# నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 30-12-2025 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:344 | పేజీలు: 4 | వెల: రూ.1/-





### సొంతింటిలోనే అద్దెకు..

సింగపూర్‌లో అధిక వడ్డీలు, అలస్య రుసుముల కారణంగా ఒక వ్యక్తి జీవితం తలకిందులైంది. 2.5 లక్షల సింగపూర్ డాలర్లు (సుమారు రూ.1.75 కోట్లు) అప్పు తీసుకున్న ఒక వ్యక్తి, అది కాస్తా వడ్డీలతో పెరిగిపోయి 21 మిలియన్ డాలర్లకు (సుమారు రూ.147 కోట్లు) చేరడంతో కష్టాల్లో కూరుకుపోయాడు.




## సభలో ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు
# మంత్రులు సిద్ధం కావాలి

**కేసీఆర్ ఎందుకు వెళ్లిపోయారో ఆయన్నే అడగండి**

- కేసీఆర్, నేను మాట్లాడుకున్నది మీకెలా చెబుతాను
- ఆసుపత్రికి వెళ్లి కూడా కేసీఆర్‌ను కలిశానని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునే పనిలో ఉందని వ్యాఖ్యలు
- మీడియా ప్రతినిధులతో రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్29,(నిజం చెప్తుతాం)
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో తాను మాట్లాడిన విషయాలు మీకెలా చెబుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు అసెంబ్లీకి హాజరైన కేసీఆర్ కొద్ది నిమిషాల్లోనే వెళ్లిపోయారు. శాసనసభ ప్రారంభం కాగానే రేవంత్ రెడ్డి, కేసీఆర్ వద్దకు వెళ్లి కరచాలనం చేసి ఆయన క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ సభలో రెండు నిమిషాలు మాత్రమే ఉన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్‌ను అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు.



## శాంతికి చేరువయ్యాం

- జెన్ స్కీతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక భేటీ
- యుద్ధాన్ని ప్రస్తుత సరిహద్దుల వద్ద నిలిపివేయాలన్నది కొత్త ప్రణాళికంటూ వ్యాఖ్య
- డాన్‌బాస్ ప్రాంత భవిష్యత్తుపైనే ప్రధానంగా ప్రతిష్ఠంభన

డిసెంబర్29,(నిజం చెప్తుతాం)
రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి చర్చలు మునుపెన్నడూ లేనంతగా పురోగమించాయని, త్వరలోనే ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఫ్లోరిడాలోని తన మార్-ఎ-లాగో నివాసంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీతో జరిగిన సమావేశం అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## అమరావతికి మళ్లీ 'రాజధాని' కళ

- కార్మికులతో కిటకిటలాడుతున్న గ్రామాలు
- ఐదేళ్ల నిశ్శబ్దం తర్వాత అమరావతి గ్రామాల్లో పండగ వాతావరణం
- ఆదివారం షాపింగ్‌తో కిక్కిరిసిన వీధులు
- ప్రస్తుతం పనుల్లో 13 వేల మంది



అమరావతి,డిసెంబర్29,(నిజం చెప్తుతాం)
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పూర్వ వైభవం కనిపిస్తోంది. ఐదేళ్లుగా నిర్మాణ ప్రాంతాల్లో నెలకొన్న నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ.. ఇప్పుడు ఎక్కడ చూసినా కార్మికుల సందడి, యంత్రాల హోరు వినిపిస్తోంది. ముఖ్యంగా ఆదివారం సెలవు కావడంతో వేలాది మంది కార్మికులు నిత్యావసరాలు, బట్టల కొనుగోలు కోసం రాజధాని గ్రామాల్లోని రోడ్ల మీదకు రావడంతో ఆయా ప్రాంతాలు జాతరను తలపించాయి.

## టాటా-ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో ఘోర అగ్ని ప్రమాదం

- ప్యాంట్రీ కారు పక్కనే ఉన్న బీ1, ఎం2 ఏసీ బోగీలు పూర్తిగా దగ్ధం
- అగ్నికీలల నుంచి బయటపడలేక బీ1 బోగీలో వృద్ధుడు సజీవ దహనం



అమరావతి,డిసెంబర్29,(నిజం చెప్తుతాం)
విశాఖపట్నం నుంచి ఎర్నాకుళం వెళు_న్న టాటా-ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ (18189) గత అర్ధరాత్రి అగ్నిప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఒక వృద్ధుడు సజీవ దహనం కాగా, వందలాది మంది ప్రయాణికులు ప్రాణభయంతో వణికిపోయారు. రైలు విశాఖ జిల్లా దువ్వాడ దాటిన తర్వాత ఎలమంచిలి సమీపంలో ఈ ప్రమాదం సంభవించింది.



## సురినామ్‌లో ఉన్మాది ఘాతుకం

- తొమ్మిది మంది ఊచకోత
- రాజధాని పారామరిబో సమీపంలో ఘటన
- మృతుల్లో నిందితుడి నలుగురు పిల్లలతో పాటు పొరుగువారు

డిసెంబర్29,(నిజం చెప్తుతాం)
దక్షిణ అమెరికా దేశమైన సురినామ్‌లో దారుణం చోటుచేసుకుంది. శనివారం రాత్రి పారామరిబో సమీపంలోని మీర్జోర్గ్ పట్టణంలో ఓ వ్యక్తి కత్తితో ఉన్మాదిలా ప్రవర్తించి తొమ్మిది మందిని ఊచకోత కోశాడు. మృతుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నారు.పోలీసుల కథనం ప్రకారం.. సదరు వ్యక్తి తన సొంత కుటుంబ సభ్యులతో పాటు పొరుగువారిపై విచక్షణారహితంగా దాడికి దిగాడు.

## వాళ్లు వద్దంటే మేమూ వద్దంటాం..

- భారత్‌తో షేక్ హ్యాండ్ అక్కర్లేదు: మోసిన్ నఖ్వీ
- టీమిండియా 'నో-షేక్‌హ్యాండ్' పాలసీపై పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ స్పందన




డిసెంబర్29,(నిజం చెప్తుతాం)
భారత క్రికెట్ జట్టు అనుసరిస్తున్న 'నో-షేక్‌హ్యాండ్' (కరచాలనం చేయకపోవడం) విధానంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చీఫ్ మోసిన్ నఖ్వీ ఘాటుగా స్పందించారు. టీమిండియా తమ వైఖరిని కొనసాగిస్తే, తాము కూడా అదే విధంగా బదులిస్తామని, వారితో కరచాలనం చేయాలనే ప్రత్యేక ఆసక్తి తమకు లేదని ఆయన స్పష్టం చేశారు.

## మైనార్టీల భద్రత అత్యంత కీలకం

- బంగ్లాదేశ్‌లో హింసాత్మక పరిణామాలపై ఒవైసీ ఆందోళన
- సెక్యులర్, జాతీయవాద పునాదులపై బంగ్లాదేశ్ ఏర్పడిందన్న ఒవైసీ



హైదరాబాద్,డిసెంబర్29,(నిజం చెప్తుతాం)
బంగ్లాదేశ్‌లో పరిస్థితులు నానాటికీ క్షీణిస్తున్న సంగతి తెలిసిందే. హింసాత్మక ఘటనలతో ఆ దేశం అట్టుడుకుతోంది. ఈ పరిణామాలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీల భద్రత, ప్రాంతీయ శాంతి నిలకడగా ఉండటం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.



## హైదరాబాద్‌లో యుద్ధ విమానాల తయారీ

- భారత వాయుసేన కోసం 80 'సీ-130జే సూపర్ హెర్క్యులస్' విమానాల తయారీకి అవకాశం
- ఐఏఎఫ్‌తో ఒప్పందం కుదిరితే హైదరాబాద్‌లోని 'టాటా లాక్‌హీడ్ మార్టిన్'లోనే పూర్తిస్థాయి విమానాల అసెంబ్లింగ్

భాగ్యనగరం త్వరలోనే భారీ రవాణా విమానాల తయారీ కేంద్రంగా (ఏరోస్పేస్ హబ్) మారబోతోంది. భారత వాయుసేన (ఐఏఎఫ్) తన అవసరాల కోసం 80 కొత్త సరుకు రవాణా విమానాలను కొనుగోలు చేయాలని నిర్ణయించడంతో, అంతర్జాతీయ దిగ్గజం లాక్‌హీడ్ మార్టిన్ తన 'సీ-130జే సూపర్ హెర్క్యులస్' విమానాలను హైదరాబాద్‌లోనే తయారు చేసేందుకు ఆసక్తి చూపుతోంది.

## మార్వాడీ యువకులే టార్గెట్‌గా
# హనీట్రాప్..

- 30 మంది ఒంటరి మహిళతో హనీ ట్రాప్
- మాజీ జైన మతం సంక్షేమం ఛైర్మన్ , వైఎస్ఆర్ సీపీ కార్పొరేటర్లే దందాలో కీలక పాత్ర?
- వన్ టౌన్ పోలీస్ ల సహాయ సహకారాలు

> "విజయవాడలో మార్వాడీ యువకులపై గత 5 సంవత్సరాల నుండి హనీ ట్రాప్ క్రింద పలు కేసులు నమోదు అయినట్లుగా తెలుస్తుంది. కేసులు నమోదైన తర్వాత కొంతమంది పెద్ద మనుషులు రంగప్రవేశం చేసి ఇరువురుతో మాట్లాడి సరి చేసి అంతో ఇంతో డబ్బులు ఇచ్చి సెటిల్ చేస్తున్నారు. ఇదంతా మనకు పైకి కనిపించేది. కాని దీనిని పరిశీలించి చూస్తే మధ్య వర్తిత్వం చేసే పెద్ద మనుషులే పేరు..




ఎన్టీఆర్ జిల్లా క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 29(నిజం చెప్తుతాం)
డబ్బు ఉన్న మార్వాడీలకు టార్గెట్ చేసి వారికి తమ దగ్గరకు ఆసరా కోసం వచ్చిన ఒంటరి మహిళలకు ఎర వేసి వారిని హనీ ట్రాప్ లోకి లాగి, కొన్నాళ్లు గడిచిన తర్వాత మహిళలతో ఏకాంతంగా ఉన్నప్పుడు ఫోటోలు , వీడియోలు తీసో, ప్రత్యక్షంగా పట్టుకుని వారిని బెదిరించి, వారి వద్ద ఉన్న సొమ్ములను కాజేసి, సెల్ ఫోన్లను లాక్కొని, పోలీస్ స్టేషన్ లో కేసులను నమోదు చేసి ఆ తర్వాత పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడినట్లు చేసి వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులను లాగుతున్నట్లుగా తెలుస్తోంది. పరువు కోసం మార్వాడీ యువకులు వారు అడిగినంత ముట్ట జెప్పుతున్నారని సమాచారం. దందాకు మాజీ జైన మత సంక్షేమ చైర్మన్ అండదండలు...? ఈ దందాకు మాజీ జైన మతం సంక్షేమం ఛైర్మన్ (వై.ఎస్.ఆర్.సి.పి.) వై.ఎస్.ఆర్.సి.పి. కార్పొరేటర్లదే ముఖ్య పాత్ర ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ నెల 25న విజయవాడ 1వ టౌన్ కు చెందిన సంజయ్ తలావత్ జైన్ అనే వ్యక్తి పై ఈ నెల 25 న తన ఇంటికి వచ్చి తనను సెక్సువల్ ఏరాస్మెంట్ చేస్తున్నాడని విజయవాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సుశీల జైన్ అనే మహిళ ఫిర్యాదు చేసింది.



## ప్రజాభీష్టం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణకు
# క్యాబినెట్ ఆమోదం

- మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు నిర్ణయం
- అన్నమయ్య జిల్లా పేరు యథాతథం, జిల్లా కేంద్రం మదనపల్లెకు మార్పు
- మొత్తం 24 కీలక అంశాలపై చర్చించి ఆమోదించిన మంత్రివర్గం
- జనవరి 1 నుంచి కొత్త మార్పులు అమల్లోకి

అమరావతి,డిసెంబర్29,(నిజం చెప్తుతాం)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేసినట్లు మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల స్వరూపాన్ని మార్పులు, చేర్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.ఈ మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయని వివరించారు.సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

# మార్వాడీ యువకులే టార్గెట్‌గా హనీట్రాప్

మొదటిపేజీ తరువాయి..

దీంతో పోలీస్ లు 154 /2025, యూ/ఎస్ 75(1) %ఎ 78(అ)(అఅ%) బిఎన్ఎస్ చట్టం క్రింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగినట్లు తెలిసింది. ఇది బయటకు కనిపించే ఒక కేసు మాత్రమే. గత 5 సంవత్సరాల కాలంలో ఇలాంటి కేసులు చాలా జరిగి పెద్ద మొత్తంలో డబ్బులను వసూలు చేసినట్లుగా తెలుస్తోంది.

**ఒంటరి మహిళలతోనే ఇదంతా...**

జైన్ కులానికి చెందిన ఒంటరి మహిళలు తమ భర్తలు చనిపోయిన తరువాత జైన్ కమ్యూనిటీ మాజీ ఛైర్మన్ (వై.ఎస్.ఆర్.సి.పి.) ని బ్రతుకు తెరువు కొరకు ఆశ్రయిస్తున్నట్లుగా తెలుస్తోంది. దీంతో అయన ఒంటరి మహిళల ఇబ్బందులను ఆసరాగా చేసుకుని వారికి డబ్బులను ఆశజూపి సమాజంలో పేరు, డబ్బు ఉన్న వ్యాపారస్తులను టార్గెట్ చేసి వారితో సన్నిహితంగా వుండమని వారి ఫోన్ నంబర్లు వివరాలను వారికి అంద చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇబ్బందుల్లో ఉన్న మహిళలు కుటుంబం గడవడానికి ఎటువంటి అవకాశం లేక పోవడంతో మార్వాడిలను ట్రాప్ చెయ్యడానికి ఒప్పుకోవడం జరిగుతున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా 20 నుండి 30 మంది మహిళలను హనీ ట్రాప్ చేయడానికి నియమించినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ఈ మహిళల సహాయంతో పెద్ద మొత్తంలో డబ్బులను కాజేసినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రాప్ లో పడిన మార్వాడిలను బెదిరించి, భయపెట్టి సెటిల్ మెంట్ కు తీసుకువస్తున్నారు. సెటిల్ మెంట్ కు అదే వార్డు వై.ఎస్.ఆర్.సి.పి. కార్పొరేటర్ వద్దకు పంపడం జరుగుతోంది. ఇదంతా ఈ హనీ ట్రాప్ లో మరో భాగము కావటం విశేషం.

**వైఎస్ఆర్సీపీ కార్పోరేటర్, పోలీస్ సిబ్బంది సహాయంతోనే...**

సదరు మార్వాడిలు వీరి డిమాండులు కు ఒప్పుకోకపోతే, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆ మార్వాడిల పై తప్పుడు కేసులు పెట్టించి వారిని భయాందోళనకు గురి చేయడం తర్వాత భాగమని తెలుస్తోంది. దీనికి గాను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పలువురి పోలీస్ వారితో ఒప్పందాలు కుదుర్చుకోవడం ఈ ట్రాప్ లో చివరి భాగం. ఈ విధంగా వచ్చిన డబ్బును వై.ఎస్.ఆర్.సి.పి కార్పొరేటర్, మాజీ జైన మతం సంక్షేమం ఛైర్మన్ (వై.ఎస్.ఆర్.సి.పి.) ., ఒకటవ పట్టన పోలీస్ స్టేషన్ లో కొంత మంది సిబ్బంది, కేసు పెట్టిన మహిళ సమానం గా పంచుకోవటం గత 5 సంవత్సరాలు గా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా గతం లో చాలా మందిని ట్రాప్ లో ఇరికించి డబ్బులను కాజేసినట్లు పలు ఆరోపణలున్నాయి. కొంత మంది యువకులపై ఇదే విధంగా సదరు మహిళ చేసిన ఫిర్యాదులు పోలీసు వారు ఎంక్వైయిరీ చేసి తప్పుడు ఫిర్యాదులు కింద తీసేయడం కూడా జరిగినట్లు తెలుస్తోంది. వీరి ఉచ్చులో పడిన మరి కొంత మంది బాధితులు ఎయిడ్స్ తో చనిపోవడం, కొంత మంది హెచ్ఐవి తో బాధ పడడం జరుగుతోంది. వీరి ఉచ్చులో ఇరుక్కున వారికి రోగం, ఆర్థిక నష్టం జరిగినట్లు తెలుస్తోంది. సంజయ్ జైన్ పై 25 న ఇదే సుశీల జైన్ అనే ఆవిడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నం. 154 / 2025 నమోదు చేయించడం జరిగగా, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసిన ముందు రోజు 23న, తర్వాత రోజున 24 న వై.ఎస్.ఆర్.సి.పి కార్పొరేటర్, ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ ఏ.ఎస్.ఐ, మాజీ. జైన్ సంక్షేమం చైర్మన్ (వై.ఎస్.ఆర్.సీ.పీ), సుశీల జైన్ సంయుక్తంగా వై.ఎస్.ఆర్.సీ.పీ కార్యాలయంలో కచేరీ పెట్టడం జరిగినది తెలుస్తోంది. సంజయ్ జైన్ వారి డిమాండ్స్ కు ఒప్పుకొక పోవడం తో తనపై కేసు నమోదు చేయించి ఆ ఎఫ్.ఐ.ఆర్ ను సంజయ్ జైన్ బాబాయి కుమారుడికి చూపించి వ్యూహాత్మకంగా అటు వై.ఎస్.ఆర్సీ.పీ కార్పొరేటర్ , ఇటు మాజీ. జైన్ చైర్మన్ , సుశీల జైన్ అను వారు కుటుంబ పరువు పొద్ది మీ అన్న వినోద్ జైన్ మాజీ టీడీపీ కార్పొరేటర్ సభ్యుడు గతి పట్టిస్తరని బ్లాక్‌మెయిల్ చేయగా లక్షల్లో డబ్బులను ముట్ట జెప్పినట్లు తెలుస్తోంది. లక్షల్లో డబ్బులు అందిన తర్వాత రాత్రికి రాత్రే ఎటువంటి ఇన్వెస్టిగేషన్ చేయకుండా కేసును తారు మారు చేసినట్టు ఒక సీన్ క్రియేట్ చేసి కేసు ను క్లోజ్ చేయడం జరిగినట్లుగా ఆరోపణలు వినవస్తున్నాయి.

## గ్రూప్-2.లో విజయం సాధించిన బుక్క సారికాకు ఘన సన్మానం



నాగారం డిసెంబర్ 29. నిజం చెపుతాం తిరుమలగిరి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి బుక్క లక్ష్మణ్ కుమార్తె బుక్క సారికా గ్రూప్%-%2 పరీక్షల్లో విజయం సాధించి మాతా శిశు సంక్షేమ శాఖలో ఎక్స్టెన్షన్ ఆఫీసర్గా ఉద్యోగం పొందడం గర్వకారణమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు అన్నారు. సారికా కొడకండ్ల మండలంలో విధులు స్వీకరించిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమెతో పాటు తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ, చదువును ఇష్టపడి కష్టపడి అభ్యసిస్తే ఉన్నతమైన విజయాలతో పాటు మంచి ఉద్యోగ అవకాశాలు సాధ్యమవుతాయని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో త్యాగంతో చదివిస్తే, పిల్లలు వారి కష్టాన్ని గుర్తించి తల్లిదండ్రుల కలలను నిజం చేయడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు.ఉన్నత ఉద్యోగాలు పొందడం ద్వారా తల్లిదండ్రులకు, గురువులకు, బంధువులకు మాత్రమే కాకుండా స్వగ్రామానికి, పట్టణానికి కూడా మంచి పేరు వస్తుందని చెప్పారు. యువత తమ తెలివితేటలు, జ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, డాక్టర్ రామచంద్రన్ గౌడ్, గిలకత్తుల రాము గౌడ్, కందుకూరి ప్రవీణ్, ముద్దంగుల యాదగిరి, పోరెల్ల లక్ష్మయ్య, పులిమామిడి సోమయ్య, తుమ్మ చంద్రమౌళి, సుంకర కిరణ్, కాసిం, విజయ్ కుమార్, ఉదయ్, దేవులపల్లి గణేష్, గూడూరు వెంకన్న, శీలం ఉపేందర్ గౌడ్, వంగరి సోమకృష్ణ, లక్ష్మణ్, శ్రీధర్, పొదిలా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం



నాగారం, డిసెంబర్ 29.నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో గొర్రెలు మరియు మేకలలో ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం ని గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా 3477 గొర్రెలు 234 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఫణిగిరి పశువైద్యాధికారి డాక్టర్ మౌనిక మాట్లాడుతూ జీవాలలో నట్టల వలన పారడం మరియు బరువు పెరగకపోవడం ,ప్రత్యుత్పత్తి సమస్యలు తలెత్తడం ,జీవాలు తిరిగి కట్టకపోవడం మరియు రోగ నిరోధక శక్తి క్షీణించడం వంటి సమస్యలు తలెత్తుతాయని కావున రైతులు ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప సర్పంచ్ సతీష్,మరియు పశువైద్య సిబ్బంది పసునూరు జై వి ఓ నాగరాజు, ఫణిగిరి ఎల్ ఎస్ ఓ టి మురళి , నవీన్ మరియు రైతులు గుండెబోయిన సోమఆర్సయ్య, మట్టిపల్లి లింగస్వామి, పేరాల చిన సమువేల్, గుండమ్మల్ల వెంకన్న లు పాల్గొనడం జరిగింది

## జీళ్ళచెరువు 1వ వార్డులో మరమ్మతు పనులు చేయించిన పెండ్ర అంజయ్య



పాలేరు, జీళ్లచెరువు. డిసెంబర్ 29 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం జీళ్ళచెరువు గ్రామంలోని 1వ వార్డులో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందిగా ఉన్నా రోడ్డు పనులను ఆ వార్డు సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ్ర అంజయ్య స్వంత నిధులతో పనులు చేయించారు. లింగనబోయిన అప్పారావు ఇంటివద్ద నాలుగు రోడ్లు కలిసి ప్రాంతంలో సీసీ రోడ్డుకు సీసీ రోడ్డుకు మధ్య ఉన్న ఖాళీ స్థలంలో చిన్న రోడ్డును నిర్మాణం లేక రెండుళ్ళుగా సమస్య ఉండటం, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోటార్ సైకిళ్ళు, స్కూల్ బస్సులు, పెద్ద వాహనాలు వెళ్లడం ఇబ్బందిగా ఉండేది. ఈ విషయాన్ని గమనించిన పెండ్ర అంజయ్య రూ.5000/- స్వంత ఖర్చులతో నిర్మాణం చేయించారు. దీంతో ఆ సమస్యకు పరిష్కారం కావడంతో

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



పాలేరు, నేలకొండపల్లి. డిసెంబర్ 29 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో ఆదివారం 28-12-2025 నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్ , నెల్లూరు భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పసుపులేటి శ్రీలత పాల్గొని మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ, ప్రజా పాలనతో ముందుకు నడిపిస్తున్నా పార్టీ, ప్రజా ప్రభుత్వం నేడు తెలంగాణ రాష్ట్ర అగ్రస్థానంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మాజీ సర్పంచి వంగవీటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుడి బోయిన వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, కనమర్లపూడి రమేష్, వాకా శ్రీనాథ్, కూరాకుల నాగేశ్వరరావు, కొమ్మూరి నరేష్, కాసాని లింగయ్య, చిట్టం శెట్టి రాంబాబు, సుభాన్, కుసుమ జనార్దన్, మొరం మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, కైలాసపు వెంకటేష్, మేకపోతుల సురేష్, మక్తాల రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ, కడియాల నరేష్, మన్నె నరేష్, వంగవీటి రవి, మాధవి సైదులు, రాముడు, గుండె పొంగు శ్రీను, కృష్ణ మరియు కార్యకర్తలు కలసి కాంగ్రెస్ పార్టీ 141 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలకు హాజరైన వున్నం బ్రహ్మయ్య



పాలేరు, కట్టుకాసారం. డిసెంబర్ 29 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కట్టుకాసారం గ్రామనికి చెందిన చుంచు అనిల్- శిరీష ల కుమార్తె చి"కీర్తన నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించిన నేలకొండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోటి శ్రీను, నంబూరి సత్యనారాయణ, ఎస్.కె హుస్సేన్, సోషల్ మీడియా మాదాసు ఆదాం, శీలం వెంకటనరసయ్య, ప్రసాద్, మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బైంసా మున్సిపాలిటీలో అంతులేని అవినీతి



డిసెంబర్ 29 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) బైంసా మున్సిపాలిటీలో అంతులేని అవినీతి జరుగుతుందని బిజెపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల్లో అవినీతి జరుగుతుందని, ముఖ్యంగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ అనిస్ పై అవినీతి ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. అనిస్‌ను విధుల నుండి తొలగించడం జరిగింది. అనిస్‌పై అవినీతి ఆరోపణలు ఉన్నాయి, ఎటువంటి జాయినింగ్ ఆడర్ కాపీ లేకుండా విధులు నిర్వహించారు. మున్సిపల్ కార్మికుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. 19 మంది హెల్త్ వర్కర్స్ ఎటువంటి జాయినింగ్ ఆడర్ లేకుండా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకున్నారు. 16 నెలలుగా ఎటువంటి జీతాలు లేకుండా పనులు చేస్తున్నారు. మున్సిపాలిటీలో చెత్త కొరకు ఉపయోగించే ఆటోలు మరియు ట్రాక్టర్స్‌లో పెట్రోల్, డీజిల్ బిల్లులలో సుమారు 50 లక్షల అవినీతి జరిగింది. దీనిపై విచారణ చేసి శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ మాజీ కౌన్సిలర్ అనిత బాలాజీ సుత్రవే కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇచ్చారు. అవినీతిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అనిత బాలాజీ సుత్రవే, బీజేపీ ఎక్స్ కౌన్సిలర్, మున్సిపల్ బైంసా సబ్ కలెక్టర్ వచ్చినప్పుడు నుండి అవినీతికి అడ్డుకట్ట వేసినందుకు సబ్ కలెక్టర్ ని పైన రాజకీయంగా కుట్రలు జరుగుతున్నాయని తాజా మాజీ కౌన్సిలర్ అనిత బాలాజీ సూత్రవే అన్నారు

## యూరియాపై ఆందోళన వద్దు

**- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు:**
**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



డిసెంబర్ 29 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)జిల్లాలో యూరియా కొరత ఏమాత్రం లేదని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. యూరియా నిల్వలు, సరఫరా తీరుపై అధికారులతో సమీక్షించిన అనంతరం సోమవారం కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం రైతుల అవసరాలకు అనుగుణంగా 8 వేల మెట్రిక్ టన్నుల (ఎం టి )యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొందరు వ్యాపారులు, దళారులు కృత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను భయాందోళనకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు.ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. యూరియా విక్రయ కేంద్రాల వద్ద అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.రైతులు దళారుల మాటలు నమ్మి అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయవద్దని, రైతులు తమ అవసరాలకు తగ్గట్టుగా మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టించినా లేదా అధిక ధరలకు విక్రయించినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు లేదా కలెక్టరేట్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ ఈ ప్రకటనలో కోరారు.

**- ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేదు**

**- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

డిసెంబర్ 29: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇసుక, ఇటుక, ఇతర ముడి సామగ్రి కొరత లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం స్పష్టం చేశారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సామగ్రి తగినంత నిల్వ ఉందని, ఈ విషయంలో లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వినియోగించే ఇసుక, ఇటుకల విషయంలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించినా, అక్రమాలకు పాల్పడినా వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. లబ్ధిదారులు ఇసుక, ఇటుక కొరతకు సంబంధించి వస్తున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని సూచించారు. ఎటువంటి సందేహాలకు తావు లేకుండా తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులను కోరారు.

# ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ద్వారా సైబర్ నేరాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన

డిసెంబర్ 29 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఫుల్ స్టాప్ ద్వారా సైబర్ నేరాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల పోస్టర్లు ఆవిష్కరించారుఫ్రాడ్ కా కార్యక్రమాలుతెలియని లింకులు క్లిక్ చేయొద్దు%-% ప్రమాదం లో పడొద్దుఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా సైబర్ అవగాహన పోస్టర్ విడుదల చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్సైబర్ నేరాలు రోజు రోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అప్రమత్తత పెంచడం లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అనే ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే పోస్టర్‌ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ గారు విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, ఓటిపి లను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు.అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను




తెరవవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, బెదిరింపుల గురించి భయపడవద్దని అన్నారు. డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఇటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు. మీరు ఏదైనా మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా1930 లేదా సంబంధిత పోలీస్ శాఖ వెబ్సైట్ లో ఉన్న చాట్ బాట్ కు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇంచార్జి వెంకట రమణ, ఆర్.ఎస్.ఐ శ్రావణి, సైబర్ క్రైమ్ సిబ్బంది ఉన్నారు.

# గ్రౌండ్ నుండే నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయి - ఆడే గజేందర్

నేరడిగొండ / బోథ్ డిసెంబర్ 29 నిజం న్యూస్, ప్రతినిధి ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాలూకా స్థాయి క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాలూకా స్థాయి క్రికెట్ పోటీలను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బోథ్ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామల సంతోష్,రెండవ బహుమతి అందజేస్తున్న స్థానిక సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి లను అభినందించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అలాగే యువత క్రీడా స్ఫూర్తి చాటలని ఎలాంటి గొడవలు లేకుండా స్నేహపూర్వక వాతావరణం లో మ్యాచ్ లు ఆడాలని ఆటలో గెలుపోటములు




సహజం అని అన్నారు. గ్రౌండ్ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా దర్భతండా సర్పంచ్ ఆడే సీతారాం, అధికార ప్రతినిధి పసుల చంటి,ఆత్మ డైరెక్టర్ అబుద్,అభి రెడ్డి తదితరులు ఉన్నారు.

# గల్ఫ్ కార్మికుడు దండవేణి వినోద్‌ను పరామర్శించిన జాన్సన్ నాయక్ !!

జన్నారం,డిసెంబర్ 28,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు దండవేణి వినోద్ అనారోగ్య రీత్యా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఈరోజు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు..చికిత్సకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని వినోద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ నూతన సర్పంచులను సన్మానించిన కేటీఆర్

**- తెలంగాణ భవన్ లో దద్దరిల్లిన బోథ్ నియోజకవర్గం**

**- అనిల్ జాదవ్ సైనంతో మెరిసిన తెలంగాణ భవన్**

నేరడిగొండ డిసెంబర్ 29 ( నిజం న్యూస్, ప్రతినిధి ):బోథ్ నియోజకవర్గంలో నూతనంగా గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హైదరాబాద్ తెలంగాణ భవన్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు.134 సర్పంచులు, ఉప సర్పంచులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి సన్మానించారు.ఇందులో బోథ్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.





# రతన్ టాటా సేవలు అజరామరం




**- కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ కొత్తగూడెం డిసెంబర్28 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రముఖ పారిశ్రామికవేత్త, భారతరత్న రతన్ టాటా దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ కొనియాడారు. ఆదివారం కొత్తగూడెంలోని టాటా ఏఐఏ బ్రాంచ్ లో రతన్ టాటా 88వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రతన్ టాటా వంటి మహోన్నత వ్యక్తి భారతదేశంలో జన్మించడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా, తన సంపాదనలో సింహభాగాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చించి కోట్లాది మందికి ఆదర్శంగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. లాభాల కంటే విలువలకే ప్రాధాన్యతనిచ్చిన గొప్ప మానవతా వాది రతన్ టాటా అని అన్నారు. భారత పారిశ్రామిక రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన కృషి అనన్యం అని పేర్కొన్నారు. యువత ఆయన అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి తోడ్పడాలనీ పిలుపునిచ్చారు. అనంతరం లీడర్లు, అడ్వైసర్లు 50 మందికి పైగా రక్త దానం చేశారు. రక్త దాతలను డీఎస్పీ అభినందిస్తూ వారికి సర్టిఫికేట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్, కొచ్చర్ల కమల రాణి రాహుల్ వెంకటేష్, లీడర్లు, అడ్వైసర్లు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# తలసేమియా బారిన పడ్డ ఇద్దరు చిన్నారులు



**- బతికించాలంటే లక్షలో ఖర్చు**

**- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు**



నాగారం డిసెంబర్ 29. నిజం చెపుతాం...సూర్యాపేట జిల్లా నాగారం మండలానికి చెందిన దున్నపోతుల మహేష్ కుమార్ రేణుక దంపతుల జీవితంలో విషాదం తాండవిస్తోంది. 2016లో వివాహం చేసుకున్న ఈ దంపతులు బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్ నగరానికి వలస వెళ్లారు. వీరికి ఇద్దరు కుమార్తెలు మాన్విక (8 సంవత్సరాలు), అన్విత (6 సంవత్సరాలు). ఇంట్లో పిల్లల నవ్వులతో నిండాల్సిన ఈ కుటుంబాన్ని ఒక అంతుచిక్కని వ్యాధి తీవ్రంగా కుదిపేస్తోంది.ఇద్దరు చిన్నారులు తలసేమియా అనే ప్రమాదకర వ్యాధితో బాధపడుతున్నారు. ఎర్ర రక్త కణాల లోపం కారణంగా శరీరానికి అవసరమైన ఆక్సిజన్ అందక చిన్నారులు తరచూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్యుల సూచనల ప్రకారం ప్రతి 2%-%3 వారాలకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి. అలా చేయకపోతే చిన్నారుల ప్రాణాలకే ముప్పు పొంచి ఉందని తల్లిదండ్రులు కన్నీళ్లతో చెబుతున్నారు.ప్రారంభంలో హైదరాబాద్‌లోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించినా ప్రయోజనం లేకపోయింది. అనంతరం ఎల్‌బీ నగర్‌లోని పారమిత పిల్లల వైద్యశాలలో పరీక్షలు నిర్వహించగా తలసేమియా లక్షణాలు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. కొంతకాలం పాటు తలసేమియా సికిల్ సెల్ సొసైటీ కమల హాస్పిటల్ %ఔ% రీసెర్చ్ సెంటర్లో వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం హైదరాబాద్ ఎల్‌బీ నగర్‌లోని కామినేని ట్రాన్స్‌ఫ్యూజన్ సెంటర్ %ఔ% రీసెర్చ్ సెంటర్లో చికిత్స పొందుతున్నారు.రెక్కాడితే గానీ పూట గడవని ఈ కుటుంబం ఇప్పటి వరకు చిన్నారుల వైద్య ఖర్చుల కోసం దాదాపు 5 లక్షల రూపాయల వరకు అప్పులు చేసి చికిత్స చేయించింది. కూతుర్ల ఆరోగ్యం బాగా లేకపోవడంతో తల్లి రేణుక ఇంటివద్దే ఉండి పిల్లలను చూసుకుంటోంది. తండ్రి మహేష్ ఓ ప్రైవేట్ కంపెనీలో చిరుద్యోగిగా పని చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు.వైద్యుల మాటల ప్రకారం ఇద్దరు చిన్నారులకు శాశ్వత చికిత్స (బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్) చేయాలంటే ఇద్దరికీ కలిపి 50 నుండి 60 లక్షల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ పరిస్థితిలో దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, దయగల మనసులు ముందుకు వచ్చి తమ పిల్లల ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

**- సహాయం చేయదలచినవారు ఈ వివరాలను సంప్రదించగలరు**

**- బ్యాంక్ ఖాతా పేరు: దున్నపోతుల మహేష్ కుమార్**

**- బ్యాంక్ పేరు: కెనరా బ్యాంక్**

**- శాఖ: నాగారం ఖాతా నెంబర్: 34422250049420**

**- ఐఎఫ్ఎస్సీ కోడ్: సీఎన్ ఆర్ బీ 0013442**

**- గూగుల్ పే / ఫోన్ పే నెంబర్**

**- 8688884898**

**- చిన్నారి ప్రాణానికి మీ చిన్న సహాయం పెద్ద ఊపిరిగా మారుతుంది**

# ముందస్తు మాజీ సర్పంచ్ లను అరెస్టు

ఊర్కొండ 29 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం పెండింగ్ బిల్లుల మంజూరు విషయమై చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా ఊర్కొండ పిఎస్ నందు ఎస్ఐ కృష్ణదేవ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ లను అరెస్టు చేయడం జరిగింది. ఈ అరెస్టులో భాగంగా సర్పంచుల ఆంజనేయులు. సుదర్శన్.రాజయ్య. ఖండిస్తూ గత ప్రభుత్వం లాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసిన మాజీ సర్పంచులకు మొండి చేయి చూపడం సరికాదని, కొత్తగా ఏర్పడిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకుపోయే విషయంలో గ్రామపంచాయతీలో బడ్జెట్ ఉంటే తప్ప పనులు చేయవలెనని సొంత జేబుకు చిల్లులు పెట్టుకుని మాలా అప్పుల పాలు కావద్దని సూచించారు. ఇప్పటికే మేము గ్రామాన్ని ఎన్నడూ లేని విధంగా వైకుంఠధామము, రైతు వేదిక, డంపింగ్ యార్డ్, ట్రాక్టరు, ట్యాంకరు, హరితహారం గ్రామానికి బిల్డింగ్ నిర్మాణాలకు స్థలాలను కూడా పెట్టడం వంటి ఉపయోగపడే స్థిర చరాస్తులను నిలబెట్టి అభివృద్ధికి ఎంతో దోహపడిన మేము గ్రామపంచాయతీలపై అధికారపక్షాల పెత్తనాలతో రాష్ట్రానికి రావాల్సిన ఎస్ఎఫ్సి నిధులు, జిపి ఫండ్స్ వంటి నిధులు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి ఉన్నంత వరకు సర్పంచ్ గా ఉన్న పంచాయతీ ప్రథమ పౌరుడు జేబులకు చిల్లులు పడి అప్పుల పాలు అయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. మాలాగా మీ పరిస్థితి కాకూడదని గ్రామపంచాయతీ సర్పంచ్ అంటే వన్నె తెచ్చే విధంగా ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు బడ్జెట్ మంజూరు చేసి సర్పంచుల చేత అభివృద్ధి చేయించాలని డిమాండ్




చేస్తున్నాం. గ్రామానికి ఎంతో అభివృద్ధి చేసిన మాలాంటి మాజీ సర్పంచ్లు ఎందరో అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుని వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఇంకా ఉన్న మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకోకుండా పెండింగ్ లోఉన్న బిల్లులను ముందుగా స్పెషల్ ఫండ్ ద్వారా మంజూరు చేయించాలని, అవి నేరుగా మాజీ సర్పంచ్ లకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు. రిజర్వేషన్ పరంగా ఇప్పుడున్న సర్పంచ్లను గెలిపించడంలో మాజీ సర్పంచులు కీలకపాత్ర పోషించి ఉన్నారని వారు గ్రామంలో కీలక పాత్రలో ఉన్నారని గుర్తించి వారి పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని లేదంటే ఆత్మహత్యలా లేక ప్రభుత్వంపై రణమా అన్నట్టుగా నిర్ణయాలు ఉంటాయని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వం కావున తప్పనిసరిగా మా బిల్లులను చెల్లించి మాకు తక్షణమే న్యాయం చేయవలసిందిగా కోరారు.

# ఘనంగా పంచాయతీ ప్రమాణ స్వీకారోత్సవం

**-కర్ణంగూడ గ్రామ ఉప సర్పంచ్ గా యంపల్ల రవిందర్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 29 (నిజం చెపుతాం)-: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కర్ణంగూడ గ్రామ పంచాయితీలో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పంచాయితీ సెక్రెటరీ నాగమణి, నూతన సర్పంచ్ ఒంగేటి తిరుమల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది. నూతన ఉప సర్పంచ్



గా యంపల్ల రవిందర్ రెడ్డి, 7వ వార్డు సభ్యులు యంపల్ల మహిపాల్ రెడ్డి గారు ప్రమాణ స్వీకారం చేసారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పండాల దేవేందర్ గౌడ్, పండాల రాజు గౌడ్, పండాల ధనలక్ష్మి, నల్లబోలు కీర్తి మరియు గ్రామస్థులు నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి, యంపల్ల భీంరెడ్డి, యంపల్ల సుధాకర్ రెడ్డి, యంపల్ల గోవర్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# తెలంగాణ జాతిపిత బాపు కేసీఆర్ తో భేటీ- మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు తెలంగాణ రాష్ట్రం సాధించిన తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (తెలంగాణ జాతిపిత) కేసీఆర్ ని నందినగర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిన మహానాయకుడిగా కేసీఆర్ నాయకత్వం రాష్ట్ర ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకమని రవి యాదవ్ పేర్కొన్నారు. ఉద్యమ సమయంలోనూ, పాలనలోనూ కేసీఆర్ తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలు తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిపాయని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మరియు శేరిలింగంపల్లి రాజకీయ పరిస్థితులు, బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణపై విస్తృతంగా చర్చించారు. కేసీఆర్ ఆశయాలను శేరిలింగంపల్లి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని రవి యాదవ్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## మార్షల్ ఆర్ట్స్ రంగంలో సంతోష్ కుమార్‌కు నంది అవార్డు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – హైదరాబాద్ లో ఈ రోజు జరిగిన మార్షల్ ఆర్ట్స్ అవార్డింగ్ కార్యక్రమంలో కరాటే %ట% మార్షల్ ఆర్ట్స్ కోచ్ వడ్ల సంతోష్ కుమార్ ప్రతిష్టాత్మక నంది అవార్డును అందుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ రంగంలో ఆయన చేసిన నిరంతర సేవలు, శిక్షణలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డు అందజేశారు. చిన్నారులు మరియు యువతకు కరాటే, కుంగ్‌ఫూ శిక్షణ అందిస్తూ శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, స్వీయ రక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ, “ఈ అవార్డు నాకు మరింత ప్రోత్సాహం. భవిష్యత్తులో మరిన్ని పిల్లలను మార్షల్ ఆర్ట్స్ వైపు ప్రోత్సహిస్తాను” అని తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న సినిమా హీరోయిన్, క్రీడా ప్రముఖులు, కోచ్‌లు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

## ఇంద్రా నగర్‌లో ఉచిత వైద్య పరీక్షలు.

శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ సంపూర్ణ సురక్ష కేంద్రం కొండాపూర్ ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ హెల్త్ క్యాంప్ కు బస్తీ దవాఖాన డాక్టర్ సైదా హుమా కలీం మరియు స్టాఫ్ నర్స్ విజయ, సపోర్టింగ్ శ్యామల ఆశా వర్కర్ నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్ ఆశ ఎస్ఎస్ కే మేనేజర్ మంజుల, ఓ ఓ ఆర్ డబ్ల్యు లక్ష్మి లు పాల్గొన్నారు. హెపటైటిస్ బి అండ్ ఎస్ టి ఐ మరియు హెచ్ఐవి టెస్ట్ గురించి అవగాహన కల్పించారు.. 1097 సేవల గురించి మరియు 2017 ఆక్ట్ గురించి, తెలిపారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ గా ఉందనీ రిపోర్టు వచ్చిందని, అలాగే హెచ్ఐవి మరియు సి ప్లస్ లతోపాటు బీపీ షుగర్ హెచ్ బి ఎస్ ఏజీ చేసినట్లు. అందరికీ నార్మల్ గా ఉన్నట్లు రిపోర్ట్స్ ఉన్నాయని డాక్టర్ తెలిపారు.



## ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**- విద్యార్థులకు విద్యతోనే భవిష్యత్తు**

**- శ్రీ చైతన్య ఈజీఎం మురళీకృష్ణ.**

కోదాడ, డిసెంబర్ 29(నిజం చెపుతాం) విద్యార్థులకు విద్యతోనే మంచి భవిష్యత్తు ఉందని విద్యను ఎవరు దొంగలించలేరని గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీ చైతన్య ఈజిఎం మురళీకృష్ణ అన్నారు. 2022– 23 విద్యా సంవత్సరంలో శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్ లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఐఐటీలో 22 మంది, ఎన్ఐటీలో 29 మంది, ఎయిమ్స్ ఢిల్లీలో ఒకరు సీట్లు సాధించారు వారిని సన్మానించే కార్యక్రమం సోమవారం శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య ఈజీఎం మురళీకృష్ణ పాల్గొని విద్యార్థులను శాలువా బొకేతో ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకుని మా కళాశాలలోనే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి లో సీట్లు సాధించడం అభినందనీయమని అన్నారు. వీరిలో ఒక విద్యార్థి ఆల్ ఇండియా



8వ ర్యాంకు సాధించి ఎయిమ్స్ ఢిల్లీలో సీటు సాధించినట్లు తెలిపారు. మా పాఠశాలలో చదివిన సూపర్ సీనియర్ శృతిలయ వారణాసి ఐఐటీలో సీటు సాధించి 60 లక్షల ప్యాకేజీ సాధించినందుకు ఆమెని ఘనంగా సత్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటయ్య, తెలంగాణ కోఆర్డినేటర్ జయరాజు, ప్రిన్సిపల్ గోపాలస్వామి, సూర్యాపేట కోఆర్డినేటర్ వెంకట్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన శ్రీ కోదండ రామాలయం

నేరేడుచర్ల, డిసెంబర్ 29 /నిజం చెపుతాం న్యూస్: నేడు ముక్కోటి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకోని పట్టణంలోని శ్రీకోదండ రామాలయం ముస్తాబైంది. ఆలయ అర్చకులు బ ృందావనం శ్రీరామ నర్సింహ తేజ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 30న ఉదయం 48 30కి స్వామి వారిని పల్లకిలో ఊరేగింపుగా దేవస్థానం చుట్టూ ప్రదక్షిణలు చేసి మండపంలో ఉత్సవమూర్తులను అలంకరించి ఉత్తర ద్వారంవైపుగా స్వామి వారి దర్శనాన్ని భక్తులకు కల్పించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నీరజాన మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగంచేయనున్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ కోరారు.



## ఆర్జీయూకేటీ సహాయ ఆచార్యునికి అరుదైన అవార్డు

డిసెంబర్ 29 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, తెలంగాణ రాష్ట్రంలో యువ శాస్త్రవేత్తల అదుతేమైన పరిశోధనలకు గుర్తింపుగా ఇచ్చే వార్షిక పురస్కారానికి డాక్టర్ కాశన్న ఎంపికయ్యారు. ఇది వివిధ శాస్త్రీయ విభాగాలలో అత్యుత్తమ కృషి చేసిన వారికి ఈ అవార్డు లభిస్తుంది.డాక్టర్ జె. కాశన్న, 2024–25 సంవత్సరానికి గానూ తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలోగా ఎంపికయ్యారు. ఆర్జీయూకేటీ రసాయన శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ కాశన్న, రాష్ట్రంలోనే అరుదైన డై–సెన్సిటైజ్డ్ సోలార్ సెల్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటుపై కృషి చేస్తున్నారు.ఈ ల్యాబ్ ద్వారా సౌర శక్తిని విద్యుత్తుగా మార్చే ప్రక్రియపై పరిశోధనలు జరుగుతున్నాయి. దశాబ్దాలుగా పరిశోధనల్లో ఉన్న గ్రేట్జెల్ సెల్ వాణిజ్యపరంగా ఆశించిన విజయం సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలో, సంప్రదాయ సిలికాన్, డైల కంటే తక్కువ ఖర్చుతో తయారయ్యే కొత్త సోలార్ సెల్ మెటీరియల్స్‌ను







కనుగొనడంపై ఆయన ద ృష్టి సారించారు.డాక్టర్ కాశన్న సింథటిక్ కెమిస్ట్రీలో నిషా తులు. ముఖ్యంగా క్యాన్సర్, అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి వ్యాధుల నివారణకు ఉపయోగపడే కొత్త రసాయన పదార్థాల రూపకల్పన మరియు సంశ్లేషణలో ఆయన విశేష క ృషి చేస్తున్నారు.ప్రస్తుతం ఆయన ఆర్జీయూకేటీ–బాసరలో పరిశోధన, అభివ ృద్ధి కోఆర్డినేటర్‌గా నాయకత్వ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారు.ఈ సందరరేగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ డా.జె.కాశన్నను అభినందించారు. ఆర్జీయూకేటీలో ఎంతో ప్రతిభ గల అధ్యాపకులు ఉన్నారని, విశ్వవిద్యాలయ ఉన్నతికి వారు దోహదం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ లు డా. ఎస్.విఠల్, ఎస్ శేఖర్, ఫ్యాకల్టీ ఎక్స్టర్నల్ ఎఫైర్స్ ఇంచార్జ్ డా. దిల్ బహార్ తదితరులు పాల్గొన్నారు.

## బి. సి. లకు. 42%రిజర్వేషన్ కల్పించాలని తహసీల్దార్ సైదులు గౌడ్ కి వినిత ప్రతం

నేరేడుచర్ల, డిసెంబర్ 29 /నిజం చెపుతాం న్యూస్: రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సోమవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ సురిగి సైదులుకు వినతి పత్రం అందజేశారు, ఈ సందరరేగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లు అమోదించి కేంద్రానికి పంపారని తెలిపారు. కాని కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుందని, ఇట్టి విషయాన్ని బిసీలందరూ గుర్తించుకోవాలని కోరారు. 42శాతం రిజర్వేషన్ కల్పించకపోతే రాన్ను ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్,



ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, మండలాధ్యక్షుడు బత్తిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు కాపర్తి శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు బండి చంద్రయ్య, నరేష్: రవిందర్ ఉన్నారు.

## మా రోడ్డు బాగుచేయించండి సారు !!

**- ఐటిడిఏ అధికారికి వినతిపత్రం అందించిన కామన్ పల్లి ఎస్సి,ఎస్టీ కాలనీ వాసులు**

జన్నారం,డిసెంబర్ 29,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలోని కామన్ పల్లి ఎస్సి,ఎస్టీ కాలానికి వెళ్ళే రోడ్డు గుంతలమయంగా తయారయ్యింది.ప్రభుత్వాలు మారినా మా బ్రతుకులు మాత్రం మారటం లేదని కన్నీరుమున్నీరవుతున్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మేము జన్నారం మండలం కామన్ పల్లి గ్రామ పంచాయతి నాయకపుగూడ ఎస్టీ మరియు ఎస్సి కాలనికి చెందిన దళిత గిరిజన ప్రజలము.గత 120 సంవత్సరాల నుండి మా పూర్వికులు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు.కాని మాకు ఇంత వరకు ఎటువంటి మౌళిక సౌకర్యాలు లేవు.సుమారు 200 మంది జనాభ ఉండి 120 ఓటర్లు 40 నివాస గ ృహాలు ఉన్న మా కాలనీలో పిల్లలకు చదువుకునేందుకు బడిలేదు,అంగన్ వాడి సెంటర్ లేదు,రోడ్డు మార్గము లేదు,మిషన్ బగీరథ నీటి సరాఫర్ అరకొరగా ఉన్నది.కామన్ పెల్లి రోడ్డు నుండి 2కిలోమీటర్ల దూరంలో ఎస్సి కాలని అక్కడి నుండి 1 కిలోమీటర్ నాయికపు గూడెంకు రోడ్డు లేదు వర్షాకాలంలో ఇరుకు రోడ్డు బురద మయంగా మారి నడకకు పనికి రాకుండా ఉన్నది.చదువుకునే చిన్న పిల్లలు మూడు కిలో మీటర్లు నడిచి కామన్ పల్లికి బురదలొ ప్రయాణం చేయాల్సివస్తుంది.గిరిజన గూడెం కామన్ పల్లిలో సుమారు 15 కుటుంబాలు ఉండగా 01 ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయినది.ఇక్కడి నుండి ఉన్నత విద్యకు,ప్రాథమిక విద్యకు, విద్యార్థులు పూర్తికాలం బడికి పోలేక విధ్యను మధ్యలో మానేస్తున్నారు.అందుకే 15 కుటుంబాలు ఉన్న నాయికపు కులస్థులు జనంలో ఇంతవరకు చదువు కున్నవారు



లేరు.ఇప్పుడున్న తరం పిల్లలు అరకొర చదువుతో పాఠశాల విద్యకు దూరం అవుతున్నారు.విధ్య లేక ఉపాది లేక యువత పట్టణ ప్రాంతాల్లో వలసవెళ్ళిపోతున్నారు.గడిచిన కాలంలో పాలకులకు,కలెక్టర్,తహసిల్దార్,గారికి వినతి పత్రాలు ఇచ్చిన న్యాయం జరగలేదు.నాయికపు గూడ ప్రజలకు నివాస గ ృహాలు లేవు,ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదు గెలిచిన ఎమ్మెల్యేలు అది చేస్తా ఇది చేస్తా అని నమ్మబలకు తున్నారు కాని అభివ ృద్ధి చేయడం లేదు.కావునా మా యొక్క దీనా పరిస్థితిని అర్థంచేసుకొని మా గ్రామాలకు 3కిలోమీటర్ల రోడ్డు సౌకర్యం మరియు అంగన్ వాడి సెంటర్,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మా ఊరు ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెంబి గంగన్న,పెంబి శ్రీను,పెంబి కవిత,కత్తెరపాక రవి,కత్తెరపాక ప్రేమ్ కుమార్,మోదంపల్లి ఆనంద్,ఓరగంటి అనిల్ కుమార్,చేదం భీమయ్య,పెంబి రమేష్,పెంబి పుష్పలత,పెంబి గంగజల తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల గూడు దక్కే వరకు 'ఎర్రజెండా' అండగా ఉంటుంది!

, డిసెంబర్ 29: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లాలోని జర్నలిస్టులు తమ న్యాయమైన ఇళ్ల స్థలాల సాధన కోసం చేపట్టిన పోరాటం నేటితో 7వ రోజుకు చేరుకుంది. ఈ సందరరేగా ఆర్డీవో కార్యాలయం ముందు జరుగుతున్న దీక్షా శిబిరాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, జిల్లా కార్యదర్శి భుక్య రమేష్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎస్. విలాస్, సీనియర్ నాయకులు ఎస్.ఎన్ రెడ్డి, శ్రీనివాసచారి సందర్శించి జర్నలిస్టులకు పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందరరేగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం వారం రోజులుగా వణికించే చలిలో నడిరోడ్డుపై దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం ఇచ్చే వరకు సీపీఐ పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని, ఈ పోరాటంలో జర్నలిస్టులకు ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో జర్నలిస్టుల చుట్టూ తిరిగే నాయకులు, గెలిచిన తర్వాత వారి సమస్యలను విస్మరించడం వారి కపట నీతికి నిదర్శనం. భూబకాసురులకు వందల ఎకరాలు ధారాదత్తం చేస్తున్న ఈ పాలకులు, సమాజానికి దిశానిర్దేశం చేసే జర్నలిస్టులకు కొన్ని గజాల స్థలం ఇవ్వడానికి కోర్టు కేసుల సాకులు





చెప్పడం హాస్యాస్పదం అని ధ్వజమెత్తారు.అధికారులు ఏసీ గదుల నుండి బయటకు వచ్చి క్షేత్రస్థాయిలో జర్నలిస్టుల ఆవేదనను చూడాలని, తక్షణమే ఇళ్ల స్థలాల కేటాయింపుపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.కలమెత్తిన జర్నలిస్టులు కదం తొక్కితే పాలకుల పునాదులు కదులుతాయని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో జర్నలిస్టులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు.ా

## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ శ్రీనివాస్!!

జన్నాోం,డిెంెంబుో్ 29,(నిజం చ్పుతాం ఘ్యూఞు)

జన్నాోం జుుండ□ల కేం్వదర్దో గత కొన్ని ోోజులుగా జుుతిణ్షిమితం్ద;క తిూగుతూ్న ˊక జుహిళ్కాు గజునించిు కానిణ్టేబ్ద్ వ్రాన్ణు వ్రపఖీుత్వ ఆణుప్వతిక్చ =ణుకెల్లి జుూుజుత్వం చాటుకున్నాూ. ఈోోజు బఖ్టాండ్ ణమీపర్దో జుుతిణ్షిమితం ్ద;క తిూగుతూ్న జుహిళ్క గాజీుపడింది.చీటుగా ్ప్ళఖుఖ్ను కానిణ్టేబ్ద్ వ్రాన్ణు త్వని చూణి చీక్కడిక్చ్ప్లి త్వూు వ్రపఖీుత్వ ఆణుప్వతిక్చ తూలించి జుహిళ్కకు ్ఫ్ధ్యం ఛూుుంచి చలిక్చ దుప్పట్చ కొనిచ్చి జుూుజుత్వం చాటుకున్నాూ.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నిర్మల్‌లో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

డిసెంబర్ 29: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, నిర్మల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల బాలికల వైజ్ఞానిక ప్రదర్శన (డీఎల్‌బీవీపీ)తో పాటు ఇన్‌స్పైర్ జిల్లా స్థాయి ప్రదర్శన మరియు ప్రాజెక్టుల పోటీలు%--%2025 మొదటిరోజు సోమవారము నిర్మల్‌లో ప్రారంభమయ్యాయి. కొండాపూర్‌లోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాల వేదికగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభకు వేదిక:

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పరిశోధనా ద ృక్పథాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. విద్యార్థులు రూపొందించిన వినూత్న శాస్త్రీయ నమూనాలు, పరిశోధనా ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ జిల్లా స్థాయి ప్రదర్శన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నారు. మంగళవారం రోజుతో ముగియనున్న ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు,



తల్లిదండ్రులు, ప్రజలు సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా విద్యాశాఖ అధికారులు దర్శనం భోజన్న కోరారు.

# పట్నాపూర్ సర్పంచ్ పంద్రం సుగుణకు సన్మానం

**- కడదారపు భాస్కర్ ఐకెపి సీసీ ఆధ్వర్యంలో**

బోథ్ డిసెంబర్ 29,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతి ఎన్నికలలో వరుసగా రెండోసారి సర్పంచ్ గా ఎన్నికైన సర్పంచ్ పంద్రం సుగుణ శంకర్ ని సోమవారం ఐకేపి సిసి భాస్కర్ ఆధ్వర్యంలో మహిళ సంఘాల తరుపున శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కడదారపు భాస్కర్ సిసి మాట్లాడుతూ జనరల్ స్థానం నుండి పోటీ చేసి మహిళా విజయం సాధించడం చాలా గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు .గతంలో సర్పంచ్ గా ఉండి గ్రామస్తులకు చేసిన అభివ ృద్ధి పనులే ఇంతటి మెజారిటీ కారణమైనయని ప్రజలు పనులు చేసే సర్పంచ్ లను ఎల్లపుడు ఆశీర్వదిస్తునే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం




లో సెక్రటరీ మిథున్ చక్రవర్తి సబ్ సెంటర్ డాక్టర్ ప్రియాంక ఏఎన్ఎం స్వప్న వివో అధ్యక్షురాలు తోడషం గంగామణి విఓఏ మాడవి శ్రీనివాస్ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేణుక చౌదరిని మర్యాదపూర్వం కలిసిన నూతన సర్పంచ్ లు. మూడు వెంకట్ నాయక్ అజ్మీర నీలిమ బాలాజీ నాయక్

తిరుమలాయపాలెం డిసెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్,,,ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో లక్ష్మీదేవి పల్లి అజ్మీర తండా ల లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు మూడు వెంకట్ నాయక్, అజ్మీర నీలిమ బాలాజీ నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు బోడ సుదర్శన్ రాజ్యసభ సభ్యురాలు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందరరేగా ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో అత్యధిక గ్రామపంచాయతీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పట్ల రేణుక చౌదరి హర్షం వ్యక్తం చేశారు ఇది కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజల ఆకాంక్షల అనుగుణంగా పనిచేస్తూ గ్రామాల్లో సుపరిపాలన అందించాల్సిన బాధ్యత ఎంతో ముఖ్యమని రేణుక చౌదరి సూచించారు అభివ ృద్ధి సంక్షేమ పథకాలు చివరి అంచుల ప్రజలకు చేర్యాల క ృషి చేయాలని ప్రతిష్టను గ్రామస్థాయిలో మరింత చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందరరేగా రేణుక చౌదరి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తిరుమలాయపాలెం మండలం లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన



ఆదరణ ఎంతో గర్వకారణం. ఇది ప్రజలకు కాంగ్రెస్పై ఉన్న నమ్మకానికి స్పష్టమైననిదర్శనం. నూతనంగా ఎన్నికైన సర్పంచులు లకతీతంగా ప్రజలందరికీ న్యాయం చేస్తూ పారదర్శకంగా పాలన అందించాలని గ్రామాల అభివ ృద్ధి దేశాభివ ృద్ధికి పునాది ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సర్పంచ్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ గ్రామాల్లో సుపరిపాలనకు మార్గదర్శాలుగా నిలవాలన్నారు నిలవాలన్నారు ఉండాలన్నారు

# నాగమ్మ దశదిన కర్మలో పాల్గొన్న బీపీ నాయక్

బోనకల్:డిసెంబర్ 28 నిజం చెపుతాం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు బీపీ నాయక్, తన స్నేహితుడు మరీదు శివక ృష నాయనమ్మ దివంగత మరీదు నాగమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన దివంగత నాగమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. దివంగత నాగమ్మ కుమారులు రాజు మరియు వారి కుటుంబ సభ్యులను బీపీ నాయక్ పరామర్శించి, ఈ బాధాకర సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకుడు గుగులోతు ధనుష్, మనవడు శివక ృష మరీదు మరియు ఇతర కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.



దివంగత నాగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# చంద్రాయన్ పల్లిలో ఏం జరిగింది?

**ఆ వ్యక్తి మృతికి కారకులు ఎవరు..?**

మూడ్గుల మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో ఈనెల 13న సర్పంచ్ అభ్యర్థిగా దోనాదుల క ృషా రెడ్డి ఇంటికి వంట మనిషిగా అలియాబాద్ గ్రామం శామీర్ పేట మండలం మేడ్చల్ జిల్లాకు చెందిన పల్లె శ్యామును వంట మనిషిగా ఆయన సోదరి ద్వారా పిలిపించుకున్నారు. అదే రాత్రి ఏమి జరిగిందో తెలియదు గానీ వంట మనిషిగా వచ్చిన పల్లె శ్యామ్ ఎలా శవమయాడని మ ృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఏదేమైనాప్పటికీ మ ృతి చెందిన శ్యామ్ మ ృత దేహం అదే చోట ఉండకుండా రాత్రికి రాత్రే కీసర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద మ ృతదేహాన్ని పడవేయడంలో అంతర్య ఏమిటో అంతుచిక్కడం లేదని మ ృతుని కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆ నోట ఈ నోట కీసర పోలీసులకు తెలియడంతో శ్యామ్ మ ృతదేహం వద్దకు పోలీసులు చేరుకొని ఆ శవాన్ని హైదరాబాద్ లోని గాంధీ వైద్యశాలకు తరలించినట్టు మ ృతుని కుటుంబ సభ్యులకు తెలిసిందని వారు చెప్పారు. ఏదేమైనా శ్యామ్ కుటుంబ సభ్యులు చనిపోయిన శవాన్ని జంతువుల కన్నా హీనంగా అడవిలో పడవేయడం అక్కడి నుండి వైద్యశాలకు తరలించడం అంతలోనే పోస్టుమార్టం నిర్వహించడం ఈ ద ృశ్యాలు అన్నీ చూస్తుంటే ఒక సినిమాలో జరిగిన విధంగా అనిపిస్తుందని మ ృతుని కుటుంబ సభ్యుల ఆరోపిస్తున్నారు. ఏదేమైనా ఒక సామాన్య వ్యక్తి మ ృతి చెంది 16 రోజులు గడిచినప్పటికీ ఘటన జరిగిన పరిధిలోని పోలీసులు ఈ కేసు పై నీరుగార్చడం మాకు బాధగా ఉందని కుటుంబ సభ్యులు



ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఏదేమైనాప్పటికీ దళిత సంఘాల నాయకులతో కలిసి కుటుంబ సభ్యులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. సంబంధిత పోలీసులు మ ృతి చెందిన వ్యక్తికి న్యాయం చేస్తారా? హత్య చేసిన దుండగులకు సహకరిస్తారా? మండల ప్రజలు వేచి చూడాల్సిందే?

**సీఐ వివరణ ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని పోస్టుమార్టం నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్య తీసుకుంటామని సీఐ వేణుగోపాల్ రావు చెప్పారు.**

# కోటి రూపాయల వ్యయంతో నూతన మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్టు గ్రేటర్ ఇన్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్

**- జింకల గూడెం గ్రామంలో మసీదు శంకుస్థాపన - సయ్యద్ ఇమామ్ కు ఘన సన్మానం.**

తిరుమలాయపాలెం డిసెంబర్ 29 నిజం చెబుతాం న్యూస్,, తిరుమలయపాలెం మండలంలో గోల్ తండ గ్రామపంచాయతీ లోని జింకలగూడం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మసీదుకు శంకుస్థాపన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్, గ్రేటర్ ఇన్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుమారుగా కోటి రూపాయల అంచనాతో పూర్తిగా తమ సొంత నిధులతో మసీదు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్న సయ్యద్ ఇమామ్ సేవాభావం అందరి మనసులను కదిలించింది. మ సౌహార్ధం సామాజిక బాధ్యతకు ప్రత్యేకగా ఈ కార్యక్రమం నిలిచిందని గ్రామస్తులు కొనియాడారు. గ్రామాన్ని ద ృష్టిలో ఉంచుకొని ఎన్నో సేవాభావ కార్యక్రమాలను ప్రతి సంవత్సరం చేస్తూ తమ వంతు కర్తవ్యంగా భావిస్తూ తమకు చేతనైనది సహాయం చేస్తూ ఎంతో సేవలను అందిస్తున్న మదర్ సాయి చారిటబుల్ ట్రస్ట్, గ్రేటర్ ఇన్రాస్టే చైర్మన్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి తన సొంత ఖర్చులతో భూమిని కేటాయించటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని మత పెద్దలు గ్రామ పెద్దలు చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారుఈ సందరరేగా మదర్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్, గ్రేటర్ ఇన్రాసే చైర్మన్ సయ్యద్ ఇమామ్ ను గోల్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప



సర్పంచ్ తో పాటు ఆయా వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రజల ఐక్యతతో గ్రామ అభివ ృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. మసీదు నిర్మాణానికి ముందుకు వచ్చిన సయ్యద్ ఇమామ్ కు జింకలగూడం పరిసర గ్రామాలకు ముస్లిం పెద్దలు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సవార్ధాన్ని మరింత బలోపేతం చేస్తాయని వారు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మథర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ వెయిటర్ ఇన్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ మాదిరిపురం మదర్సా కరెస్పాండెంట్ బాది ఉజ్జిమ గ్రామ పెద్దలు సయ్యద్ మదర్ సాహెబ్ గోల్ తండా సర్పంచ్ బానోత్ సుజాత అనిల్ కుమార్ ఉప సర్పంచ్ షేక్ చందు సయ్యద్ మదర్ డీలర్ షేక్ కరీం షేక్ ఇమామ్ సయ్యద్ ఇమామ్ సయ్యద్ మదర్ సయ్యద్ సైదా షేక్ నజీర్ సయ్యద్ సిలార్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

**- మూడున్నర కోట్ల బీటీ రోడ్డుకు శ్రీకారం**

**- మేకల తండా గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ బానోత్ లక్ష్మీ బద్రునాయక్.**

తిరుమలాయపాలెం డిసెంబర్ 29 నిజం చెబుతాం న్యూస్,,, రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో తంబూరి దయాకర్ రెడ్డి రామ సహాయం నరేష్ రెడ్డి ఆశీర్వాదంతో మా గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తామని మేకల తండా సర్పంచ్ బానోత్ లక్ష్మి బద్రు నాయక్ అన్నారు ఎన్నో ఏళ్లుగా అభివ ృద్ధికి నోచుకోలేని మేకల తండా గ్రామపంచాయతీ ని నూతనంగా ఎన్నికైన బానోత్ లక్ష్మీ బద్రు నాయ క్ అభివ ృద్ధి పథంలో నడిపిస్తానని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో, రామ సహాయం నరేష్ రెడ్డి ఆశీర్వాదంతో మేకల తండా కుక్కల తండ గ్రామపంచాయతీలను అభివ ృద్ధి పదంలో నడిపిస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ స్పష్టం చేశారు. గత రెండు నెలల క్రితం రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేసిన బీటీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. అభివ ృద్ధికి తొలి అడుగు వేశారు మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా చేపట్టిన ఈ రోడ్డు పనులు గ్రామ ప్రజలకు దీరకాల ప్రయోజనం చేకూర్చాలని ఆమె పేర్కొన్నారు. గ్రామపంచాయతీలో నుండి నుండి వరంగల్ వెళ్లే సుమారుగా మూడున్నర కోట్ల పనులకు గత రెండు నెలల క్రితం శంకు స్థాపన చేయగా, అట్టి పనులను నూతన సర్పంచ్ గా



ఎన్నికైన బానోతు లక్ష్మీ బద్రు నాయక్ సోమవారం బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందరరేగా సర్పంచ్ బానోత్ లక్ష్మీ బద్రునాయక్ మాట్లాడుతూ కుక్కల తండ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో తంబూరి దయాకర్ రెడ్డి ఆశీస్సులతో, రామ సహాయం నరేష్ రెడ్డి సూచనలతో నిత్యం గ్రామ ప్రజలకు గ్రామ అభివ ృద్ధిని గ్రామ ప్రజల కు అందుబాటులో ఉంటూ పనిచేస్తానని ప్రజలకు సుపరిపాలన అందిస్తాననిఅన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాలాజీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోతు బావ్ సింగ్, బోడ లక్ష్మణ్, బానోతు రవి , శంకర్ సుక్య, రాజు బాల, పోచ, తదితరులు పాల్గొన్నారు

# లోకపల్లి తిమ్మప్ప ఆలయానికి రోడ్డు వేయాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 ( నిజం చెపుతాం) నారాయణపేట మండలం లోకపల్లికలియుగ దైవం లోకపల్లి శ్రీ తిమ్మప్ప స్వామి(శ్రీ వెంకటేశ్వర స్వామి) ఆలయానికి అసంపూర్తిగా ఉన్న రొడ్డును వేయాలని గ్రామ సర్పంచ్ చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు శనివారం జిల్లా అటవీ అధికారికి వినతి పత్రం సమర్పించారు. లోకపల్లి జిల్లా కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో కొండపై వెలసిన తిమ్మప్ప స్వామి జాతర ఉత్సవాలు 2026 ఫిబ్రవరి 1,2,3 తేదీలలో జరుగుతాయని తెలిపారు. భక్తుల సౌకర్యార్థమై దేవాలయము కొండ క్రింది భాగం నుండి దేవాలయం వరకు దాదాపు 400 మీటర్లు గల రోడ్డు సౌకర్యము ఇదివరకే భక్తులు ఇచ్చిన కానుకలచే, గ్రామస్తుల కృషితో బిటి రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. కానీ దేవాలయము వెనుక భాగంలో అటవీ శాఖ పరిధిలోగల ఈకో పార్క్ పనుల నిమిత్తము భారీ వాహనాలు వెళ్లడం ద్వారా ఆ రోడ్డు మార్గం గుంతలు పడడం ద్వారా స్వామివారి దర్శనార్థమై వచ్చే భక్తులకు గాని, పార్క్ సందర్శనార్థమై వచ్చే ప్రజలకు గాని వాహనాలు కింద పడడం,మరి కొన్ని వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయని తెలిపారు. వాటిని ద ృష్టిలో పెట్టుకొని వచ్చే స్వామివారి జాతర ఉత్సవాలకు భక్తుల కు ఆటంకం



ఏర్పడకుండా రోడ్డు వేయించాలని డి ఎఫ్ ఓ కమాలుద్దిన్ ను కోరారు. అందుకు స్పందించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కమలావుద్దీన్ సానుకూలంగా స్పందించి ప్రస్తుతం రోడ్డు మార్గానపడ్డ గుంతలను పూర్తి చేయడం, దేవాలయము వెనుక సిసి మార్గమును పూర్తి చేయుటకు చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ వార్డు మెంబర్స్ లడ్డి రమేష్, గ్రామ పెద్దలు బండ గుండ పెద్ద రాంరెడ్డి, బోస్లె శ్రీనివాసరావు, వేముల మధుసూదన్ రెడ్డి గ్రామ యువకులు దేశాయి హరిక ృష , వడ్డే రాము పిల్లి వెంకటేష్, రామక ృషా రెడ్డి, కాశతారక్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ఎస్ఐ వెంకటేశ్వర్లు.

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 ( నిజం చెపుతాం)ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణ పేట బస్టాండ్‌లో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్సై మాట్లాడుతూ ప్రయాణికులు ప్రయాణించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బస్టాండ్ లో బస్ కొరకు వెయిట్ చేస్తుంటే తమ విలువైన వస్తువులు బ్యాగులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఎవరైనా తినుబండారాలు ఇస్తే తీసుకోరాదని మాటలు కలిపి దొంగతనాలకు పాల్పడుతుంటారని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా



డయల్100 ఫోన్ చేయాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింకులు, ఓటీపీలు ఇతరులకు ఇవ్వకూడదని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ హెల్మెట్, సీటుబెల్ట్ వాడకం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని అవగాహన కల్పించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోథ్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- బోథ్ నియోజకవర్గంలో చేరికలతో దూసుకుపోతున్న ఆడే గజేందర్**



ఇచ్చోడ డిసెంబర్ 29,(నిజం చెపుతాం) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని పట్నాపూర్,మర్లపల్లీ, దేవనపల్లి, బాబేర, కంటెగాన్ గ్రామ పంచాయతీల నుండి బిఆర్ఎస్, బీజేపీ నాయకులకు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారిలో బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ, మాజీ పిఏసిఎస్,నూతన ఉప సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు,మాజీ ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, సర్పంచిగా పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థులు వారితో పాటు దాదాపు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోథ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందరరేగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, బోథ్ నియోజకవర్గంలో సమగ్ర అభివ ృద్ధి ఆడే గజేందర్ తోనే సాధ్యమవుతుందని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఆయన నాయకత్వం, వ్యక్తిత్వం పట్ల ఆకర్షితులమై ఈ నిర యం తీసుకున్నామని, గజేందర్ తో కలిసి తమ పల్లెలు, గ్రామాల అభివ ృద్ధికి క ృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందరరేగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, అధికార పార్టీలో ఉ న్నప్పుడే నిజమైన అభివ ృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని, అందుకే కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకూ భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. బోథ్ నియోజకవర్గ అభివ ృద్ధే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో కలిసి ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్నాపూర్ నుండి మాడావి జలపాత్, గోడెం యాదవ్ రావు,గంగాధర్, సుంగన్న,కిషన్ మర్లపల్లీ నుండి చేరిన వారు నూతన ఉప సర్పంచ్ తలంపుల రమేష్,మాజీ ఎంపీటీసీ లడేవార్ చంద్రశేఖర్,మాజీ ఉప సర్పంచ్ లడేవార్ కమలాకర్,నర్సయ్య,లింగ గౌడ్ మరియు దేవనపల్లి నుండి సుదర్శన్ , మా మారుతి, గెడం సురేష్,మాడవి రమేష్ , కంటెగాన్ నుండి మరియు బాబేరతండాల నుండి రాథోడ్ రమేష్, అడేం దశరథ్,అడేం భీం రావు,ఆత్రం నాందేవ్,అడేం రాజేశ్వర్, కుమారం సీతారాం తదితరులు ఉన్నారు.

# అధికార కాంగ్రెస్ పార్టీ లేకుండా బోథ్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమా

**- విచక్షణ కోల్పోయి సోయి లేకుండా మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే**
**- శాసనసభ్యులు బోథ్ నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి**
**- ఎమ్మెల్యేకొట్టే కొబ్బరికాయలు, రిబ్బన్ కటింగ్ లకు నిధులు ఇచ్చింది కాంగ్రెస్ సర్కారే**
**- అనిల్ జాదవ్ ఇంట్లో నుంచి నిధులు ఇవ్వట్లేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరువతోటే నియోజకవర్గానికి నిధులు**
**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**



ఇచ్చోడ డిసెంబర్ 29(నిజం చెపుతాం): హైదరాబాదులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో గెలిచిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాదవ్ విచక్షణ కోల్పోయి, కార్యకర్తలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి, నియోజకవర్గంలోఅల్లర్లు స ృష్టించడానికి ఉద్దేశపూర్వకంగా రెచ్చగొడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు.బోథ్ నియోజకవర్గంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సమర్థవంతంగా నియోజకవర్గ అభివ ృద్ధికి క ృషి చేస్తూ ఉంటే మంత్రులను, ముఖ్యమంత్రులను రానివ్వనంటూ మాట్లాడటం హాస్యాస్పదమని మొన్న జరిగిన పంచాయతీ ఎలక్షన్లో మేజర్ గ్రామపంచాయతీలను కోల్పోయి, పట్టు కోల్పోతున్నానన్న ఓటమి భయంతోనే ఇటువంటి మాటలు మాట్లాడడని నియోజకవర్గ ప్రజలు ఇవ్వరు బిఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వెంట లేరని దాదాపు 50 మంది సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని వారి ద ృష్టి మరల్చడానికే వారిని హైదరాబాద్ తీసుకువెళ్లాడని తెలియజేశారు.మాటల యుద్ధం కాకుండా అభివ ృద్ధిలో పోటీ పడదామని నియోజకవర్గంలో విద్వేశాలు వైశామ్యాలు పెంచే విధంగా మాట్లాడకుండా అభివ ృద్ధిపై మాట్లాడాలని సూచించారు.

# ఎంపీడీవో,ఎమ్మార్వో, ఎస్సైని కలిసిన గుత్పాల గ్రామ సర్పంచ్ - ఉప సర్పంచ్





నేరడిగొండ డిసెంబర్ 29 (నిజం న్యూస్, ప్రతినిధి ) నేరడిగొండ మండలం లోని ఎంపీడీవో శంకర్ మరియు ఎమ్మార్వో కలీం, ఎస్సై ఇమ్రాన్ ఖాన్ లను ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసిన గుత్పాల గ్రామపంచాయతీ సర్పంచ్ పెందూరు లక్ష్మీబాయి భీంరావ్, ఉప సర్పంచ్ లింగంపల్లి రమా సురేష్, గ్రామస్తులతో కలిసి గ్రామ అభివ ృద్ధికై సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడం హనుమంతు, గస్పంటి కిష్టయ్య, కొండ రాజేందర్, గోడం లక్ష్మణ్, సింగారం లాస్మన్న, కినక దేవరావు తదితరులు గుత్పాల గ్రామస్తులు ఉన్నారు.

# ఆర్టీసీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి గురు

ఇచ్చోడ డిసెంబర్ 29(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ)లో ఉద్యోగాలకు నేటి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ పోలీసు నియామక మండలి సంచాలకులు వి.వి.శ్రీనివాసరావు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. ఆర్టీసీలో 84 ట్రాఫిక్ సూపర్వైజర్ ట్రైనీ, 114 మెకానికల్ సూపర్వైజర్ ట్రైనీలు కలిపి మొత్తం 198 పోస్టుల కోసం ఇటీవల ప్రకటన విడుదలైంది. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 30 ఉదయం 8 గంటల నుంచి 2026 జనవరి 20వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు %ఎఎఫ్.ప్రబూకీఎ.ఆఅ% వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అందులో పేర్కొన్నారు. ఈ పోస్టులకు సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం, ఇతర వివరాలు ఇదే వెబ్సైట్లో ఉన్నాయని ఆయన అన్నారు.




# జనవరి 11న శ్రీ కేతేశ్వర కంకాలమ్మ జాతర!!



జన్నారం,డిసెంబర్ 29,(నిజం చెపుతాం న్యూస్)
జన్నారం మండలంలో సోమవారం రోజున శ్రీ కేతేశ్వర కంకాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కమిటీ చైర్మన్ ఎమ్మార్ నర్సింగరావు మాట్లాడుతూ జనవరి 9,10,11 తేదీలలో స్వయంభు శ్రీ కేతేశ్వర కంకాలమ్మ జాతర నిర్వహించబడుతుందని తెలియజేశారు.తేది 09/01/2026 శుక్రవారం రోజున శివలింగ సహిత హరిహర దేవతలకు పంచామ ృత అభిషేకాలు తీర్థ ప్రసాదం ధ్వజారోహణము నిర్వహించబడును.తేది10/01/2026 శనివారం రోజున శివలింగ సహిత హరిహర దేవతలకు పంచామ ృత అభిషేకాలు నిర్వహించబడును.తేది11/01/2026 ఆదివారం రోజున స్వామివారి 12వ వార్షికోత్సవ జాతర నిర్వహించబడునని కావున భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి క ృపకు పాత్రులు కాగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిలువేరు నరసయ్య,పర్ల కనకయ్య,పిల్లి మల్లయ్య,కోడిజుట్టు రాజన్న,సంద గోపాల్,పిల్లి అంజయ్య,ఒడిపెల్లి రాములు,ఒడిపెల్లి రాజన్న,పిల్లి రవి,పర్ల శంకర్,శనిగారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.!

# వైజ్ఞానిక ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి





**- జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్**

హుజూర్ నగర్ డిసెంబర్ 28 నిజం చెపుతాం న్యూస్ స్థానిక విజయ విద్యా మందిర్ హుజూర్నగర్ నందు డిసెంబర్ 2025 30, 31వ తేదీన జరుగు వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్ పరిశీలించారు. జిల్లాలోని వివిధ పాఠశాల నుండి సుమారు 350 ఎగ్జిబిట్లను ప్రదర్శనకు విద్యార్థులు ఉంచబోతున్నారని వాటిని తిలకించటానికి వివిధ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరుకావాలని తెలియజేశారు. ఈ తేదీలలో జరుగు ప్రదర్శనకు సంబంధించిన ఏర్పాటులన్ని పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్ వివిధ మండలాల మండల విద్యాధికారులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉ పాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు

# గ్రౌండ్ నుండే నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయి - ఆడే గజేందర్

**- ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాలూకా స్థాయిక్రికెట్ పోటీలు**
**- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**



బోథ్ డిసెంబర్ 29,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాలూకా స్థాయి క్రికెట్ పోటీలను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బోథ్ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామల సంతోష్,రెండవ బహుమతి అందజేస్తున్న స్థానిక సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి లను అభినందించారు. ఈ సందరరేగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అలాగే యువత క్రీడా స్ఫూర్తి చాటలని ఎలాంటి గొడవలు లేకుండా స్నేహపూర్వక వాతావరణం లో మ్యాచ్ లు ఆడాలని ఆటలో గెలుపోటములు సహజం అని అన్నారు. గ్రౌండ్ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా దళితసేన సర్పంచ్ ఆడే సీతారాం, అధికార ప్రతినిధి పసుల చంటి,ఆత్మ డైరెక్టర్ అబుద్,అభి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి పెట్టడం వలన ప్రయోజనం

**- శ్రీ వశిష్ట కళాశాల జిఎం వంశీ**



హుజూర్ నగర్ డిసెంబర్ 28 నిజం చెపుతాం న్యూస్ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక ద ృష్టి పెట్టడం వలన చాలా ప్రయోజనాలు ఉ ంటాయని శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల జీఎం వంశీ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ లో పదో తరగతి విద్యార్థులకు ఇంటర్ విద్య పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకుడు విద్యార్థికి చదువు బోధించడంతోపాటు,విషయ అవగాహన కలిగించడం,ఆ విషయాన్ని చదివించడం వలన ప్రతి విద్యార్థి ప్రయోజకుడుగా మారుతాడన్నారు.విద్యార్థి చదువుతున్న కళాశాల పరిసరాలు ఆందోళన కలిగించకుండా ఆహ్లాదంగా ఉన్నట్లయితే మనసూర్తిగా చదవగలుగుతారన్నారు.ఇంటర్ విద్యలో విద్యార్థి నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడం వలన ఆయా విషయాలలో రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు.శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల విద్యార్థుల ఆకాంక్షల కనుగుణంగా విద్యా బోధన జరుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డీన్ అనుప్ చక్రవర్తి,వైస్ ప్రిన్సిపాల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# బూరుగడ్డ దేవాలయంలో సుప్రభాత సేవా కార్యక్రమం





హుజూర్ నగర్ డిసెంబర్ 28 నిజం చెపుతాం న్యూస్ శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ఈరోజు 14వ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ. శ్రీక ృష్ణ గోదా అష్టోత్తర శతనామావళి. సేవా కాలం. ఆరగింపు మంగళ శాసనం. పాసురం తాత్పర్యం. పల్లకి సేవ. తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. %ూ%.శ్రీనివాసచార్యులు. రంగా చార్యులు. యరగాని గోపాలం. గురవయ్య. నరసింహారావు. పూర . బ్రహ్మం. వెంకటేశ్వర్లు. సత్యనారాయణ. వీరస్వామి. నాగలింగం. అనసూర్య. ఉ షారాణి. మమత. అరుణమ్మ. సక్కుబాయమ్మ. ఎలమంచమ్మ. భార్గవి. అనురాధ. శాంతమ్మ. ప్రవళిక. భారతి. లక్ష్మి. ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్.తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, కొత్తగూడెం, డిసెంబర్ 29 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో కాలుకు శస్త్రచికిత్స చేయించుకున్న పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావును సోమవారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందరరేగా ప్రమాదం జరిగిన విధానం, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలినేని నాగేశ్వరావుకు ధైర్యం చెప్పి, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు కూడా మనోధైర్యం కల్పిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# గోదావరి తీరంలో కళా వైభవం








- ఏరు ఉత్సవాల్లో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్
- జయ డాన్స్ అకాడమీ మాస్టర్ సాగర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి భద్రాచలం, డిసెంబర్ 29 (నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలో నిర్వహిస్తున్న ఏరు ఉత్సవాలు గోదావరి తీరాన అంబరాన్నంటాయి. సోమవారం నాడు నదీ తీరంలో ఏర్పాటు చేసిన సాంస్క ృతిక ప్రదర్శనలు పర్యాటకులను, స్థానిక ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ అలంకరణలు, రంగురంగుల దీపాల వెలుగుల మధ్య గోదావరి ప్రవాహ హెూరుకు తోడైన కళాకారుల అభినయం ఉత్సవాలకు ప్రత్యేక శోభను చేకూర్చింది.ప్రత్యేక ఆకర్షణగా 'సాగర్' బ ృందం న ృత్యాలఈ వేడుకల్లో ప్రముఖ డాన్స్ మాస్టర్ సాగర్ నేత ృత్వంలోని బ ృందం ప్రదర్శించిన న ృత్య రూపకాలు హైలైట్‌గా నిలిచాయి. ముఖ్యంగా డ్యాన్సర్లు కొక్కిశెట్టి దేవిక, జాహ్నవి మరియు లీల, వైష వి తమ అదు ్భతమైన హావభావాలతో, లయబద్ధమైన అడుగులతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. భారతీయ సంస్క ృతిని ప్రతిబింబించేలా వారు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద న ృత్య సమ్మేళనం గోదావరి నదికి నీరాజనం పలికినట్లుగా సాగిందిజిల్లా కలెక్టర్ ప్రశంసలుకళాకారుల ప్రతిభను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మన సంస్క ృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కళాకారుల క ృషి ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. జయ డాన్స్ అకాడమీ మాస్టర్ సాగర్ శిక్షణలో దేవిక జాహ్నవి, లీల, వైష వి బ ృందం ప్రదర్శించిన తీరు అదు ్భతంగా ఉందని పేర్కొంటూ వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు.పర్యావరణ సందేశం – సాంస్క ృతిక పరిమళంప్రక ృతి మరియు కళల సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమం కేవలం వినోదాన్నే కాకుండా, నదుల ప్రాధాన్యతను మరియు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. భక్తి, ఉత్సాహాల మధ్య సాగిన ఈ ప్రదర్శనలు ఏరు ఉత్సవాలను సందర్శకుల హ ృదయాల్లో ఒక మరపురాని అనుభూతిగా నిలిపాయని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరిని కలిసిన గురిజాల గోపి





- పినపాక నియోజకవర్గం రాజకీయాలపై చర్చ
- భవిష్యత్తులో పార్టీలో కీలక పదవి వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన రేణుక చౌదరి..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గురిజాల గోపి సోమవారం మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఫైర్ బ్రాండ్ నేత రేణుకా చౌదరి గారిని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర ్భంగా పినపాక నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాలను ఆమె ద ృష్టికి తీసుకువెళ్లారు. ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు, కార్యకర్తల సమస్యలు, ప్రజా సమస్యలపై విస్త ృతంగా చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర ్ఘంగా సమీక్షించారు. గురిజాల గోపి పార్టీ కోసం గతంలో చేసిన సేవలను రేణుకా చౌదరి గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు.భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ జరిపారు. పినపాక నియోజకవర్గంలో పార్టీ పునాదులను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపే కార్యక్రమాలపై సూచనలు చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెంచే విధంగా ముందుకు సాగాలని సూచించారు.గురిజాల గోపికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని రేణుకా చౌదరి అభిప్రాయపడ్డారు. ఆయనకు సముచిత స్థానం కల్పించేందుకు జాతీయస్థాయి నాయకులతో చర్చిస్తానని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రోటోకాల్ కలిగిన మంచి బాధ్యత ఇవ్వడానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడే నాయకులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు విజయాలపై ఆమె ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ భేటీ సానుకూల వాతావరణంలో కొనసాగింది.రాబోయే రోజుల్లో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని ఆశాభావం వ్యక్తమైంది. పార్టీ బలోపేతానికి కలిసి పనిచేస్తామని ఇరు నేతలు స్పష్టం చేశారు. ఈ సమావేశం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.చరిత్ర స ృష్టించిన మహనీయుడు రతన్ టాటా

# చరిత్ర సృష్టించిన మహనీయుడు రతన్ టాటా




- బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్
- ఘనంగా రతన్ టాటా జయంతి వేడుకలు.
- వ్యవస్థల నిర్మాత రతన్ టాటాకు ఘన నివాళులు
- పాల్గొన్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్.
- ఒక వ్యక్తి ప్రారంభించిన సంస్థ ఎన్నో వ్యవస్థలుగా ఎదిగి చరిత్రలు సృష్టించిన రతన్ టాటా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రముఖ పారిశ్రామికవేత్త, భారతరత్న రతన్ టాటా దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ కొనియాడారు. ఆదివారం కొత్తగూడెంలోని టాటా ఏఐఏ బ్రాంచ్ లో రతన్ టాటా 88వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర ్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. రతన్ టాటా వంటి మహెూన్నత వ్యక్తి భారతదేశంలో జన్మించడం మనందరి అద ృష్టమని పేర్కొన్నారు. కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా, తన సంపాదనలో సింహభాగాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చించి కోట్లాది మందికి ఆదర్శంగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. లాభాల కంటే విలువలకే ప్రాధాన్యతనిచ్చిన గొప్ప మానవతా వాది రతన్ టాటా అని అన్నారు. భారత పారిశ్రామిక రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన క ృషి అనన్యం అని పేర్కొన్నారు. యువత ఆయన అడుగుజాడల్లో నడిచి దేశాభివ ృద్ధికి తోడ్పడాలనీ పిలుపునిచ్చారు కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సతీష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రభావశీలురైన పారిశ్రామికవేత్తలలో అగ్రగణ్యుడు భావితరాలకు సూర్తిదాత కరోనా సమయంలో దేశానికి అండగా నిలిచిన మహానుభావుడు మళ్లీ పుడతావా ఈ భారత భూమిలో భారతరత్నం శ్రీ రతన్ టాటా ఒక వ్యక్తిగా ప్రారంభించిన సంస్థ వ్యవస్థలుగా ఎదిగి చరిత్ర స ృష్టించిన రతన్ టాటా పుట్టినరోజు ఆ మహనీయుని స్మరించుకుందాం ఆయన ఒక చిన్న సంస్థను ఏర్పాటు చేసి ప్రపంచ వేదికపై ఉన్నత స్థాయికి చేర్చిన ఆయన శ్రమ క ృషి పట్టుదల ఈ దేశానికి గర్వకారణంగా నిలిచాయి ఆయన సమాజానికి ఉపయోగపడే సంస్థలను నిర్మించారు లాభాల కంటే విలువలకు ప్రాధాన్యమించిన గొప్ప దానశీలి సామాన్యుడి కోసం ఆలోచించిన కోటీశ్వరుడు మనం కోరుకున్నది ఏది మన ఊళ్లో వచ్చి వాలదు అది ఎన్నో ఎన్నో ప్రయత్నాలు సాహసంతోనే పొందగలం అడుగు ముందుకు వేయకుండా గమ్యాన్ని చేరలేం మీ కుటుంబ రక్షణ కోసం నీవు తీసుకున్న టాటా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకుని ఉంటే నీవు అస్తమించినా సరే అది ఉదయిస్తున్న సూర్యునిలా మీ కుటుంబానికి ఆసరాగా నిలుస్తోంది నీవు బ్రతికుండగానే నీ కుటుంబాన్ని ఎలా ఆనందంగా చూచుకున్నావో అదేవిధంగా నీ తర్వాత కూడా వారు అలాగే ఉండటానికి అవకాశం ఉంది అని చెప్పడం జరిగింది అనంతరం లీడర్లు, అడ్వైసర్లు 50మందికి పైగా రక్త దానం చేశారు రక్త దాతలను డీఎస్పీ అభినందిస్తూ వారికి సర్టిఫికేట్ ను అందించారు ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్,బామ్ రాహుల్ వెంకటేష్,లీడర్లు,అడ్వైసర్లు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.




# కాలేజీ రహదారి ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించాలి




- పోలీసుల తీరు సరికాదు
- పి.వై.ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్,ముసలి సతీష్

చర్ల,డిసెంబర్ 29(నిజం చెపుతాం):ప్రభుత్వ కాలేజి మార్గంలో ఉన్న మద్యం దుకాణాన్ని తక్షణమే తొలగించాలని పి.వై.ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ పేర్కొన్నారు.కళాశాల దారిలోనే మద్యం దుకాణం తొలగించాలని కోరుతూ కళాశాల విద్యార్థులతో కలిసి భారీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీ రూట్లో మద్యం దుకాణం ఉండడం మూలాన విద్యార్థినీలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారాని మద్యం మత్తులో ఉండే వ్యక్తులు అమ్మాయిల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.గతంలో సైతం ఇలాంటి సంఘటనలు అనేకం జరిగాయని అయినప్పటికీ అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదని అంటున్నారు.కాలేజీ పరిసరాల ప్రాంతంలో మద్యం దుకాణం ఉండడం కారణంగా చదువుకునే యువత వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని ఆరోపించారు.మద్యం దుకాణంతో పాటు కళాశాల చుట్టుపక్కలనున్న దుకాణాలను సైతం తొలగించాలని డిమాండ్ చేశారు.అధికారుల నిర్లక్ష్య కారణంగానే గంజాయి మత్తు పదార్థాలు నాటుసారా విక్రయాలు చర్లలో జోరుగా సాగుతున్నాయని ఆరోపించారు.తక్షణమే కాలేజీ రోడ్లో గల మద్యం దుకాణాన్ని తొలగించాలని లేనియెడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.పోలీసు తీరు సరికాదని విమర్శించారు..కళాశాల మార్గంలో గల మద్యం దుకాణాన్ని తొలగించాలని విద్యార్థులతో కలిసి శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తనను అరెస్టు చెయ్యడం ఏంటని ప్రశ్నించారు.. స్వలాభం కోసం ఆందోళనలు చెయ్యడం లేదని భవిష్యత్తులో ఆడపిల్లకు ఎలాంటి ప్రమాదం జరగకూడదనే ఆందోళనలు చేపట్టినట్లు పేర్కొన్నారు.అక్రమ అరెస్టులతో సమస్యలు పరిష్కారం కావని ఇక అరెస్టులతో ఉద్యమాలు సైతం ఆగిపోవని అన్నారు.పోలీసులు తమ వైఖరి మార్చుకోని కాలేజీ రోడ్లో ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించడానికి క ృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గొంది మూయన్న బీరబోయిన కార్తీక్ ఎందుకన్నా పిడిఎస్యు మండల కార్యదర్శి హాలో ప్రేమ్ కుమార్ జై కుమార్ నాన్న పరుపు మహేష్ సాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు....

# విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి..

- కళాశాల ప్రిన్సిపాల్.ఎన్. నరేంద్ర..-
-ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం....




చర్ల,డిసెంబర్ 29(నిజం చెపుతాం)ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్ల యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్.ఎస్.ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాలను సుందరయ్య కాలనీలో సోమవారం ప్రారంభమైయ్యాయి.కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొయ్యూరు సర్పంచ్,ఉప సర్పంచ్ కె.రాజు, రాజేశ్వరి,ఎన్.ఎస్.ఎస్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ కామేశ్వరరావులు పాల్గొని మాట్లాడారు.విద్యార్థి దశ నుండే ప్రతి వ్యక్తి సేవాభావం కలిగి ఉండాలన్నారు.తాము చదువుకునే రోజుల్లో ఎన్.ఎస్.ఎస్ చేపట్టే సేవ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు గుర్తు చేశారు.విద్యార్థులు క్రమం తప్పకుండా ఎన్.ఎస్ఎస్ డైరీని చదువుతూ అందులో ఉన్న మంచిని అలవర్చుకోవాలన్నారు.చదువుతో పాటు సమాజ అభివ ృద్ధిలో సైతం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దీంతో పాటు గ్రామాల్లో నెలకొన్న మూఢ నమ్మకాలను తొలగించడానికి సైతం చదువుకునే యువత పూనుకోవాలన్నారు.అప్పుడే మనం చదువుకున్న చదువుకు విలువని అన్నారు..కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి యొక్క విలువను పెంచేది సేవా మార్గమేనని ప్రతి విద్యార్థి సేవాభావం కలిగి ఉండాలన్నారు. సేవాభావం కలిగి ఉండే వ్యక్తికి సమాజంలో అరుదైన గౌరవం దక్కుతుందని అన్నారు.ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులకు మంచి గుర్తింపు, గౌరవం దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పిఓ జి సుధాకర్,జిపిఎస్ హెడ్మాస్టర్ కే సత్యనారాయణ,మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపూర్వమైన స్నేహం... మధురమైన కలయిక





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 29 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: మున్సిపాలిటిలోని పైలట్ కాలనీ ప్రాంతంలోకాలనీ శ్రీవాణికేతన్ పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వమైన స్నేహం మధుర మైన కలయికతో ఆత్మీయ సమ్మేళనమయ్యారు. ఆనాడు చదువుకున్న రోజులను, ఆటపాటల మధ్య గడిపిన జీవితాన్ని స్మరించుకున్నారు. పాఠశాల మొత్తం కలియ తిరుగుతూ ఆనాటి మధుర జ్ఞాపకాలను, గురువులు బోధించిన పాఠ్యాంశాలను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... తోటి స్నేహితులకు ఎలాంటి కష్టం వచ్చిన ఆపద కాలంలో అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎన్ని ఉన్నత చదువులు చదివినా... ఉన్నత స్థానాల్లో సిరంగా ఉండి 27 ఏళ్ళ తర్వాత కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గురువులు నేర్పిన పాఠాలు జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, తల్లిదండ్రుల తర్వాత గురువులు ఎంతో ప్రాధాన్యమని అన్నారు. అనంతరం స్నేహమేరా జీవితం అంటూ పూర్వ విద్యార్థులంతా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపిన తర్వాత అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. తొలుత హెల్ప్ ఎవర్ ట్రీ ఫౌండేషన్ మండల అధ్యక్షులు అమూల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమ్మనాన్న వ ృద్ధాశ్రమంలో వ ృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సమన్వయ కర్త అమూల్ శ్రీను నేత ృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వంశీ. కుమారస్వామి . నాగరాజు, పరమేష్, సంపత్, బివివిపి, అబ్దుల్లా, రవి, జీవన్, ప్రవీణ్ తేజ్, సంజీవ రెడ్డి, జాన్ ఖాసీం, ఇస్మాయిల్. డి శ్రీను, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి లక్ష్యంగా ముందుకు సాగాలి

- ఖమ్మం మహిళల కబడ్డీ జట్టును అభినందించిన దయాకర్ రెడ్డి.



పాలేరు, డిసెంబర్ 29 ( నిజం చెపుతాం న్యూస్)రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో త ృతీయ బహుమతి సాధించిన ఖమ్మం జిల్లా మహిళల జట్టు మరింత మెరుగైన ఆటతీరుతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని తెలంగాణ రెవెన్యూ, గ ృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి, ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తుంబూరు దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. కరీంనగర్‌లో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ తెలంగాణ రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ క్రీడా ఉత్సవాల్లో ఖమ్మం జిల్లా మహిళల జట్టు స్త్రీల విభాగంలో త ృతీయ బహుమతి సాధించి కాంస్యంతో నిలిచింది. ఈ సందర ్భంగా జట్టు సభ్యులను దయాకర్ రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే రాష్ట్రాన్ని దాటి జాతీయ స్థాయిలోనూ ఖమ్మం క్రీడాకారిణులు సత్తా చాటగలరని అన్నారు. అదేవిధంగా డీ వై ఎస్ వో తుంబూరు సునీల్ రెడ్డి కూడా అభినందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల క్రిస్టాఫర్ బాబు, జట్టు కోచ్ శివ జ్యోతి, మేనేజర్ శ్రీనుతో పాటు కబడ్డీ అసోసియేషన్ సభ్యులు పాల్గొని జట్టును అభినందించారు.

# గోదావరి తీరంలో ఆధ్యాత్మిక శోభ

# - కన్నుల పండగగా తెప్పోత్సవం







**- స్వామివారి దివ్య దర్శనంతో పరవశించిన భక్తులు- ఘనంగా తెప్పోత్సవం**
**- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**
**- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా 1100 మంది పోలీసులతో బందోబస్తు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 29 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో శ్రీ సీతా రామచంద్రస్వామి తెప్పోత్సవం భక్తులకు కన్నుల పండగగా నిర్వహించబడింది. గోదావరి నదిలో అత్యంత వైభవంగా జరిగిన తెప్పోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తజనం తరలివచ్చారు. స్వామివారి దివ్య దర్శనంతో భక్తులు పరవశించి, జై శ్రీరామ్ నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది. సుమారు 1100 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ, గోదావరి తీర ప్రాంత భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆలయ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. తెప్పోత్సవం సందర్భంగా గోదావరి నది పరిసరాలు దీపాల కాంతులు, వేద మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్వామివారి కృపతో ప్రజలందరికీ శుభసంతోషాలు, శాంతి సమృద్ధి కలగాలని భక్తులు ప్రార్థించారు.

# బోథ్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- చేరికలతో దూసుకుపోతున్న - ఆడే గజేందర్**

నేరడిగొండ /బోథ్ డిసెంబర్ 29( నిజం న్యూస్, ప్రతినిధి )పట్నాపూర్,మర్లపల్లీ, దేవనపల్లి, బాబేర, కంటెగాన్ గ్రామ పంచాయతీల నుండి బిఆర్ఎస్, బీజేపీ నాయకులకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ, మాజీ పిఏసిఎస్,నూతన ఉప సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు,మాజీ ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, సర్పంచిగా పోటీచేసిన స్వతంత్ర అభ్యర్థులు వారితో పాటు దాదాపు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోథ్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, బోథ్ నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి ఆడే గజేందర్ తోనే సాధ్యమవుతుందని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఆయన నాయకత్వం, వ్యక్తిత్వం పట్ల ఆకర్షితులమై ఈ నిర యం తీసుకున్నామని, గజేందర్ తో కలిసి తమ పల్లెలు, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, అధికార పార్టీలో ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని, అందుకే కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకూ భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. బోథ్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో కలిసి ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. చేరినవారిలో పట్నాపూర్ నుండి మాడావి జలపాత్, గోడెం యాదవ్ రావు,గంగాధర్, సుంగన్న,కిషన్ మర్లపల్లీ నుండి చేరిన వారు నూతన ఉప సర్పంచ్ తలంపుల రమేష్,మాజీ ఎంపీటీసీ లడేవార్ చంద్రశేఖర,మాజీ ఉప సర్పంచ్ లడేవార్ కమలాకర,నర్సయ్య,లింగ గౌడ్ మరియు దేవనపల్లి నుండి సుదర్శన్ , మా మారుతి, గెడం సురేష్,మాడవి రమేష్ , కంటెగాన్ నుండి మరియు బాబేరతండాల నుండి రాథోడ్ రమేష్, అడేం దశరథ్,అడేం భీం రావు,ఆత్రం నాందేవ్,అడేం రాజేశ్వర్, కుమారం సీతారాం తదితరులు ఉన్నారు.

# ఫ్రెండ్స్ వెలేఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెలేఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా సోమవారము హుడా కాలనీ భారతి మహిళా మండలి ఆధ్వర్యములో సంతోషి మాత గుడి దగ్గర మరియు దీప్తిశ్రీ నగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెలేఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ



విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. ఈ పోటీలలో విజయలక్ష్మి, రమ్య విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు శ్రీమతి అనసూయ , కృష్ణ కుమారి , రాధారాణి, స్వయంప్రభ, హేమలత ఫ్రెండ్స్ వెలేఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, శాంతకుమార్ పాలుగొన్నరు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకుందాం

**- సమాజ సేవకులు ఔట్ స్టాండింగ్ మెగా బ్లడ్ డోనర్ గాలిపెల్లి కుమార్.**



ఇల్లంతకుంట డిసెంబర్ 29(నిజం చెపుతాం)డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కరీంనగర్ జిల్లా రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నారు, వారికీ గ్రామ ప్రజలు, యువత ప్రతి ఒక్కరూ సహకారరి%శీ%చాలి అని గాలిపెల్లి కుమార్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించుకోవడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే ఆ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కుమార్ విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల పేరుతోజిల్లా లోని, మండలంలోని గ్రామాలు, ప్రధాన కూడళ్లలో అనుమతి లేకుండా కేక్ కటింగ్లు, బైక్ ర్యాలీలు, పార్టీల నిర్వహణ, డీజేలు మరియు భారీ సౌండ్ బాక్సులతో శబ్ద కాలుష్యం సృష్టించడం చట్టరీత్యా నిషేధించబడినవని స్పష్టం చేశారు. ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, శాంతియుతంగా జరుపుకోవాలని గాలిపెల్లి కుమార్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయమని, యువత క్షేమమే సమాజ భవిష్యత్తని భావించి ఈ సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. నూతన సంవత్సరంలో కరీంనగర్ జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, భద్రతతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు

# ఆదిలాబాద్ చిరు వ్యాపారస్థుల మధ్య గొడవ

గుడిహత్నూర్ ఆదిలాబాద్ డిసెంబర్ 29 (నిజం చెపుతాం ప్రతినిధి) ఆదిలాబాద్ చిరు వ్యాపారస్థుల మధ్య గొడవ నెలకొంది, సోమవారం మల్టీ పర్పస్ గ్రౌండ్ ఎదుట, కొబ్బరి బొండాలు విక్రయించే వారితో పాటు, కూరగాయలు విక్రయించే, వారి మధ్య స్థలం విషయం లో గొడవ జరిగింది, కూరగాయలు అమ్మే మహిళను, కొబ్బరి బొండాలు అమ్మే వారు అడ్డుకున్నారు, ముదిరాజ్ నాయకుడు రాము అక్కడికి చేరుకోవడంతో, ఉద్రిక్తత నెలకొంది, దీంతో ఎస్ ఐ అశోక్ ఘటన స్థలానికి చేరుకొని, ఇరువర్గాల వారిని సముదాయించారు.

# రాష్ట్రస్థాయి ఖో ఖో క్రీడాకారిణి కొమ్ముల గౌతమి ఎంపిక



ఇల్లంతకుంట డిసెంబర్ 29(నిజం చెపుతాం) నవంబర్ 11వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల కథలాపూర్ లో ఖో ఖో పోటీలు నిర్వహించారు. దీనిలో రాజన్న సిరిసిల్ల ఖో ఖో టీం (అండర్ 14) ప్రాతినిధ్యం వహించడం జరిగింది. రాజన్న సిరిసిల్ల అండర్ 14 బాలికల ఖో ఖో టీం లో పెద్ద లింగాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడాకారిణి కొమ్ముల గౌతమి7వ తరగతి ఖో ఖో క్రీడలో అదుతేమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జూనియర్స్ ఖో ఖో పోటీలకు ఎంపిక అయ్యారు.రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు ఈనెల 29వ తేదీ నుండి జనవరి 1వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్ లో జరగనున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎంపికైన గౌతమి నిఈ విద్యార్థికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో రాణించేలా కృషిచేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సంద్రకారి రాజు ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిన తిరుపతి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పెద్ద లింగాపూర్ పాఠశాలను రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన రాజు సార్ ని విద్యార్థులతల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఆర్ఎంపి డాక్టర్ చికిత్స వల్ల వ్యక్తి మృతి

**బద్దెనపల్లి ఆర్ఎంపి డాక్టర్ మచ్చ. పరుశరామ్ ఇచ్చిన ఇంజక్షన్ వికటించి తంగళ్ళపల్లి మండలం టెక్స్ టైల్ పార్క్ మేస్త్రి కూలి మహమ్మద్ హమీద్ మరణించడం జరిగింది అతనికి భార్య ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు**



తంగళ్లపల్లి, డిసెంబర్ 29, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన (మృతుడు) మహమ్మద్ హమీద్, తండ్రి ఇస్మాయిల్, వయసు 47 సంవత్సరాలు, ముస్లిం, అను అతడి కి ఈరోజు ఉదయం 08:30 గంటల సమయంలో చాతిలో మంట వస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పగా హమీద్ ను బద్దెనపల్లి గ్రామంలోని ఆర్ఎంపి డాక్టర్ అయిన మచ్చ పర్శరాములు వద్దకు తీసుకొని వెళ్లగా హమీద్ ను పరీక్షించి రెండు ఇంజక్షన్లు వేయగా హమీద్, 05 నిమిషాలలో అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోయాడు అని, హమీద్ స్పృహలోకి రాకపోయేసరికి వెంటనే హమీద్ ను సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా డాక్టర్ పరిశీలించి హమీద్ చనిపోయినాడు అని చెప్పినారు అని, మృతుడి యొక్క భార్య శాబేర, తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ వచ్చి ఆర్ఎంపి డాక్టర్ నిర్లక్ష్యం వల్ల తన భర్త చనిపోయినాడు అని దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ గారు ఆర్ఎంపి డాక్టర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపినారు.

# ఘనంగా హిందూ సమ్మేళనం




కాకినాడ, డిసెంబర్ 29 (నిజం ప్రతినిధి): రాష్ట్రీయ స్వయంసేవక్ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక రాజంపేట 31వ వార్డ్ లో స్వయం సేవకులు బంగారు లోవరాజు అధ్యక్షతన హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూజ్యశ్రీ దివ్యానంద సరస్వతి స్వామీజీ పాల్గొని హిందువులను ఉద్దేశించి ప్రసంగించారు. హిందువుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యతగా ఉండాల్సిన అవసరం ఉందని తెలియచేసారు. విశిష్ట అతిథి ఆంధ్ర శబరిమల కుసుమంచి సత్య శ్రీనివాస భూపతి మాట్లాడుతూ హైందవ ధర్మం రక్షణ కోసం పోరాడుతున్న ఆర్.ఎస్. ఎస్. 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడమనేది చాలా గొప్ప విషయమన్నారు. భావితరాలకి హిందూ సంస్కృతి అందించాల్సిన బాధ్యత మనఅందరిపై ఉందని తెలియచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన గోపాలస్వామి మాట్లాడుతూ ఆర్.ఎస్.ఎస్. అయోధ్య రామాలయం కోసం ఎన్నో పోరాటాలు చేసి ఈరోజు హిందువుల ఐక్యతతో నిర్మాణం చేసుకున్నామని, హిందువుల ఐక్యత చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమన్నారు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిరెడ్డి మాలకొండయ్య, జ్యోతుల రాజేష్, దొడ్డి వీరేంద్ర, చెక్క రమేష్, పైడిమల్ల చెరియన్ , ప్రతాప్, మరే బుజ్జి, కూరపాటి సూరిబాబు బంగారు దుర్గ భవాని, ఎన్. శివ, దొడ్డి అప్పలరాజు, నాగులకొండ బద్రి, సుధా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలుఅందించే దిశగా-శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ, డిసెంబర్ 29 (నిజం ప్రతినిధి): కాకినాడ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు అందించాలనే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 32, 33,34,35 డివిజన్లకు సభందించి పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగాణంలో మధ్యాహ్నం 27,28,29,30,31, డివిజన్లకు సంబంధించి అన్నదాన సమాజంలోనూ ప్రజాధర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ స్మార్ట్ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటికి పరిష్కారం మార్గాలు చేపట్టడమే కొరకు ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని, నగర అభివృద్ధి, మౌలిక వసతులు, త్రాగునీరు, పారిశుధ్యం, రహదారులు తదితర అంశాలపై ఫిర్యాదులు తగ్గు ముఖం పట్టాయని అన్నారు. ప్రస్తుతం వ్యక్తిగత పెన్షన్, ఇళ్ల స్థలాల కోసం పిర్యాదులు అధికంగా వస్తున్నాయని వాటిని పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను అక్కడికక్కడే నమోదు చేసి, త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువయ్యేలా చేస్తాయని, ప్రజా సమస్యలపై నేరుగా స్పందించడానికి ఇవి దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, టిపిఆర్ఓ శైలజ, డిసిపి కృషా రావు, డి కనకారావు, స్థానిక కూటమి శ్రేణులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, %వాఖ% రహీం బాబు, గుజ్జు దుర్గ లక్ష్మణరావు, బంగారు సూర్యావతీ సత్యనారాయణ, చింతలపూడి రవి, రిక్క లక్ష్మి, పొంగ బుజ్జి, పసుపులేటి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి బూరయ్య, కోడూరి పెద్ద, రెడ్డనం సత్తిబాబు, నేమాని సత్యనారాయణ, చిట్టిబాబు, మనోహర్ గుప్తా, అమలకంటి బలరాం, పొంగా సత్య, గబ్బర్ సింగ్, బాక్సర్, తోట రెడ్డి, కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సుభాష్ చొరవతో కోటిపల్లి రేవు పునః ప్రారంభం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 29..నిజం చెపుతాం న్యూస్.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ముఖ ద్వారమైన కోటిపల్లి రేవు ఎట్టకేలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో పునః ప్రారంభమైంది. సోమవారం కోటిపల్లి రేవు పంటును కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం రేవు నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. గోదావరి ఉధృతి, ఇతర సాంకేతిక కారణాలవల్ల రేవు రాకపోకలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ విషయమై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంబంధిత అధికారులతో చర్చించి రేవు పునః ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో పూజలు నిర్వహించి కోటిపల్లి రేవును వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. రేవు పున: ప్రారంభంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కు వెళ్లే వారు తక్కువ సమయంలోనే చేరుకోవచ్చు.



హమ్మయ్య.. మంత్రి సుభాష్ చొరవుతో రేవు పునః ప్రారంభమైందంటూ స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రేవు నిర్వాహకులు రేవు శ్రీను, కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, పెమ్మాడి సత్తిబాబు, రవ్వా భూషణం, వెంకటేష్ తడాల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల ఫోరం మండలా అధ్యక్షుడిగా రంగా నరేష్ గౌడ్

రాజపేట,డిసెంబర్ 29(నిజంచెపుతాం) రాజపేట మండల సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా పాముకుంట సర్పంచ్ రంగ నరేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా వెంకటాపూర్ సర్పంచ్ నడిమింటి నరేష్,కార్యదర్శిగా ఉప్పరి నరేష్,సహాయ కార్యదర్శిగా సోమరం సర్పంచ్ గొలుసుల అనుష యాకూబ్ లను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందరరేగా మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రంగ నరేష్ మాట్లాడుతూ.. మండల సర్పంచ్ ల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండి కృషి చేస్తామన్నారు. సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్న మండల సర్పంచ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలరాజ్ గౌడ్,విట్టల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పరిష్కార వేదికగా 400 అర్జీలు





కాకినాడ, డిసెంబర్ 29 (నిజం ప్రతినిధి): అర్జీదారుల సంతృప్తికరమైన పరిష్కారాలు ఇచ్చేలా అధికారులు పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లాస్థాయి కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద గ్రీవెన్స్ హాలు జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ట్రైనీ కలెక్టర్ మానీషా, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్. శ్రీధర్, డీఎంహెచ్ఓ డా.జె.నరసింహనాయక్, కాకినాడ డివిజన్ అభివృద్ధి అధికారి పి. వాసుదేవరావు తదితర అధికారుల కాకినాడ జిల్లా చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్.. అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 400 అర్జీలు అందాయి.ఈ సందరరేగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వివిధ సమస్యలపై అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలకు నాణ్యమైన పరిష్కరం చూపాలన్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు, తమ యొక్క అర్జీలను, వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జేసీ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీకి ఉరేసిన కేంద్ర సర్కార్...





**- గ్రామీణుల పొట్టకొట్టేందుకు బీజేపీ యత్నం..**
**- మహాత్మాగాంధీ పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి..**
**- లేదంటే ప్రజా ప్రతిఘటన తప్పదు..**
**- కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్**
**- భువనగిరి మున్సిపల్ పరిధిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిరావ దినోత్సవం..**
**- టీపీసీసీ పిలుపు మేరకు గాంధీ విగ్రహం వద్ద ఆ మహాత్ముని జెండా ఎగురవేసి నిరసన...**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్29(నిజం చెపుతాం)మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారిస్తూ...గ్రామీణ పేదల ఉపాధికి కేంద్ర సర్కార్ ఉరి వేసే ప్రయత్నం చేస్తుందని కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆరోపించారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావ దినోత్సవం సంధర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే ప్రయత్నాలకు నిరసనగా టీపీసీసీ పిలుపు మేరకు భువనగిరి మున్సిపల్ పరిధిలోని జెండా ఆవిష్కరణ చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందరరేగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ...దేశంలో పేద ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మహాత్మా గాంధీ పేరుతో ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం,రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు సమకూర్చడం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఉపాధి లభించిందని,ఎంతోమంది ఆకలి చావుల నుంచి రక్షించబడడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు సైతం అభివృద్ధి చెందాయన్నారు. అయితే పేద ప్రజల ఉపాధిని ఓర్వలేని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని బలహీనపరిచి, కొత్త పేరుతో ప్రవేశపెట్టడం ద్వారా పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి 90 శాతం నిధులు ఇస్తుండగా, కొత్త చట్టంతో 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం ఇస్తుందని 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని అనడం ఉపాధి హామీ పథకానికి సమాధి కట్టడమేనన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ వైఖరితో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని ఇప్పుడు ఈ భారం కూడా తోడవడంతో చాలా రాష్ట్రాలు ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్ముడు పేరుతో కాంగ్రెస్ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రయత్నం చేస్తే ఓర్వలేని బీజేపీ పేద ప్రజలను మళ్లీ ఆకలి చావులకు బలిచేసే విధంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు.అదే విధంగా మహాత్ముడి పేరుతో సాగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వ అన్యాయాన్ని ప్రజ క్షేత్రంలో ఎండగడతామన్నారు. నిన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీర్మానించినట్టు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించని పక్షంలో జనవరి 5వ తేదీ నుండి కాంగ్రెస్ పార్టీ పక్షాన దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ ఏర్పాటు పై ప్రజావాణిలో పిర్యాదు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 29 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణంలోని రాయిగడ్డ 1.వ వార్డు లో కాలనీలో సెల్ ఫోన్ టవర్ ఏర్పాటును నిరసిస్తూ. ప్రజావాణిలో కలెక్టర్ కు కాలనీవాసులు పిర్యాదు చేయడం జరిగింది. నివాస ప్రాంతాల మధ్య సెల్ టవర్ నిర్మించడం వల్ల వెలుపడే రేడియేషన్ వల్ల చిన్నపిల్లలు.. వృద్ధులకు అనారోగ్య. సమస్యలు ..క్యాన్సర్ లాంటి సమస్యలు తలెత్తుతాయని... ప్రజల ఆరోగ్యాని కాపాడాలని కలెక్టర్ కోరారు. గతం లో టవర్ ఏర్పాటు ఆపాలని మున్సిపాలిటీలో కమిషనర్ కు కంప్లైంట్ కూడా చేయడం జరిగిందని తెలిపారు. సెల్ టవర్ వల్ల ప్రజలు ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉన్నందున్న ఎట్టి పరిస్థితుల్లో టవర్ నిర్మాణాని ఆపాలని కాలనీ వాసులు కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు, చుక్క రాజు... . సంతోష్ కుమార్,.జెటి నరేష్,



పూజారి శివకుమార్, కాలనీవాసులు. టైలర్ శ్రీను, గుజ్జుల శీను, వేణుగోపాల చారి, కిరణ్ మహిళలు. చందన, శ్రీలత, శ్రీనివాసులు చారి. పార్వతమ్మ, నరేష్. కిరణ, విరాట్ , నరేష్ , 1.వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మోగిన బార్ కౌన్సిల్ ఎన్నికల నగరా







**- తెలంగాణ బార్ కౌన్సిల్ పోటీలో మున్నూరు రవీందర్**
**- వనపర్తి బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎంపిక**
**- నామినేషన్ల పర్వం ప్రారంభం**
**- జనవరి 30న ఎన్నికలు**
**- ఫిబ్రవరి 10న ఫలితాలు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 30 (నిజం చెపుతాం) న్యాయవాదులకు హామీల వర్షం తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఎన్నికల నగారా మోగింది. ఈనెల 27 నుంచి 31 వరకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు.ఈ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది ప్రజల న్యాయవాదిగా పేరుపొందిన మున్నూరు రవీందర్ ను వనపర్తి బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఆయన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల బరిలో ఉన్నారు. ఈనెల 27 నుంచి ప్రారంభమైన బార్ కౌన్సిల్ ఎన్నికల నామినేషన్ల పర్వం సందరరేగా సీనియర్ న్యాయవాలి మున్నూరు రవీందర్ నామినేషన్ ఈనెల 28 న హైదరాబాదు బారు కౌన్సిల్ లో వనపర్తి లోని ప్రముఖ న్యాయవాదుల తో కలసిదాఖలు చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తాను ముఖ్యమైన 5 అంశాలతో న్యాయవాదుల ముందుకు వెళ్తున్నాని వారు సహకరించాలని విజ ప్తి చేశారు. (1) బారు కౌన్సిల్ అకౌంట్స్ పారదర్శకతబీ (2) న్యాయవాదులకు మాత్రమే సూపర్ స్పెషలిటి హాస్పిటల్‌బీ (3) జూనియర్ న్యాయవాదులకు 5 సం.ల వరకు ప్రతి నెల రూ. 20,000/- లు స్టైఫండ్‌బీ (4) బారు కౌన్సిల్ నుండి రూ. 10,00,000/- ల ఆరోగ్య కార్డ్స్ వెలేరు ఆరోగ్య కార్డ్స్ రూ. 2,00,000/- తో పాటుబీ (5) న్యాయవదులకు ఇంటి స్థలాలుబీముఖ్యమైన పై సౌకర్యాలు కల్పించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వనపర్తి బార్ అసోసియేషన్ తన అభ్యర్థిత్వని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని జనవరి 4 నుంచి 6 వరకు ఉపసంహరణ ఉంటుందని అదే విధంగా దరఖాస్తుల పరిశీలన జనవరి 1 నుంచి 3 వరకు ఉంటుందని తెలిపారు. ఈ బార్ కౌన్సిల్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తుది జాబితాను జనవరి 8న విడుదల చేస్తారని బార్ కౌన్సిల్ ఎన్నికలు జనవరి 30న ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్ హాల్లో ఎన్నికలు ఓటింగ్ ప్రక్రియ నిర్వహించ బడుతాయని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 10న ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారని మున్నూరు రవీందర్ తెలిపారు. కొన్ని సంవత్సరాల పాటు తాను న్యాయవాద వృత్తిలో పనిచేస్తున్నానని తెలిపారు ఈ ఎన్నికల్లో గెలిపిస్తే బార్ కౌన్సిల్లో బలమైన ప్రాతినిధ్యం పారదర్శక పాలన న్యాయవాదుల సంక్షేమం కోసం లక్ష్యంగా పనిచేస్తానని మున్నూరు రవీందర్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలతో పాటు వృత్తిపరమైన సమస్యల పైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి బార్ కౌన్సిల్లో తీసుకున్న ప్రతి నిర యం స్పష్టంగా జవాబుదారీ విధానంలో ఉండే విధంగా తాను కృషి చేస్తానని ఆయన తోటి న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాక న్యాయవాదుల మధ్య ఐక్యత పెరిగేలా బార్ కౌన్సిల్ నిజమైన సేవా పథకంగా మారేలా కృషి చేస్తానని పేదలు, దివ్యాంగులు, వృద్ధులు న్యాయం సహాయం అందించడం తన వంతు బాధ్యతగా కర్తవ్యం గా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. బార్ కౌన్సిల్లో బాధ్యత గల నాయకత్వం ఎంతో అవసరమని అది దృష్టిలో పెట్టుకొని ఈ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఆయన లాయర్లకు విజ్ఞప్తి చేశారు. బార్ కౌన్సిల్లో తాను గెలిస్తే మాటలతో కాకుండా చేతలతో చేసి చూపిస్తానని న్యాయవాదుల సంక్షేమం కోసం వృత్తి గౌరవం పెంపొందేలా కృషి చేస్తానని, నమ్మకాన్ని కొమ్ము చేయకుండా కేవలం పదవి కోసం కాకుండా న్యాయవాదుల భవిష్యత్తును నిర యించే ఈ కీలక మలుపును గుర్తుపెట్టుకుని తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో న్యాయవాదుల భవిష్యత్తును నిర యించే ఈ ఎన్నికలు న్యాయవాదులకు ఎంతో కీలకమని అందుకోసం సమర్థులకు పట్టం కట్టి గెలిపించాలని కోరారు.

# సాధువెల్లి లో ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ కేంద్రం ప్రారంభం





**-మహిళలకు టైలరింగ్ లో గొప్ప అవకాశం.. సర్పంచ్ ప్రసాద్**

యాదగిరిగుట్ట, డిసెంబర్29(నిజంచెపుతాం) మండలంలోని సాధువెల్లి గ్రామంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్ర రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి రామానంద తీర్థ రూరల్ ఇనిస్టిట్యూట్ సౌజన్యంతో మహిళలకు ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రాన్ని సోమవారం సర్పంచ్ సుంకె ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందరరేగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీల, శ్రీకాంత్ రెడ్డిలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల కోసం ఏర్పాటు చేస్తున్న ఉచిత టైలరింగ్ కార్యక్రమం అభినందనీయమని, టైలరింగ్ శిక్షతో మహిళలు స్వయం ఉపాధి పొందుతారని, ట్రైనర్ ని ఏర్పాటు చేసి టైలరింగ్ లో శిక్షణ ఇస్తున్నందుకు ఆరుట్ల ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ కి చైర్మన్ సుశీల శాలువాతో సన్మానం చేశారు. గ్రామంలో ఉచిత టైలరింగ్ కేంద్రం ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీల, శ్రీకాంత్ రెడ్డి, ధర్మారెడ్డి గూడెం సర్పంచ్ రాజయ్య, ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు బాలరాజు గౌడ్, గణేష్ గౌడ్, దుబ్బాసి కుమారస్వామి, ఈడెం రామకృష , ఇంజ మణెమ్మ, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**- స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉపసర్పంచ్,వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:డిసెంబర్ 29(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా యువజన కాంగ్రెస్ మోటకొండూరు మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు మోటకొండూరు గ్రామ పంచాయతీ ఎన్నికలో 12వ వార్డు సభ్యులుగా గెలుపొందినందున యువజన కాంగ్రెస్ నాయకులకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్,ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు మంగ కిరణ్,అధ్యక్షతన నూతన సర్పంచులకు ఉపసర్పంచు,వార్డు సభ్యులకు అందరికీ శాలువాతో ఘనంగా సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ మండల యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యంపై అవగాహన.

డిండి, డిసెంబర్ 29 , నిజంచెపుతాం : డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో దిండి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేల ఆరోగ్యంపై ,సోమవారం అవగాహన కల్పించారు. నేల నమూనాలను ఎలా సేకరించాలో, పంట వైవిధ్యీకరణ ,నేల కాలుష్యం, నీటి కాలుష్యం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, మొక్కల సమగ్ర పోషక నిర్వహణ గురించి పాఠశాల విద్యార్థులకు ,మండల వ్యవసాయ అధికారి రే హానా, డిండి క్లస్టర్ ఏ ఈ ఓ వెంకటేష్ వివరించారు.



# రాఘవాపూర్ లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ కార్యక్రమం

ఆలేరు డిసెంబర్ 29 (నిజం చెపుతాం)రాఘవాపూర్ గ్రామంలో గొర్రెలు,మేకల కోసం ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పరిదే మమత సంతోష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 437 గొర్రెలు,84 మేకలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగింది.నట్టల నివారణ మందుల వలన జీవాలలో రోగ నిరోధక శక్తి పెరిగి,అవి బలంగా తయారవుతాయని,దీంతో గొర్రెల కాపరులకు ఆర్థికంగా లాభాలు చేకూరుతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల పశు వైద్య అధికారి డా.పి.చైతన్య,ఉప సర్పంచ్ మద్దెల నరేష్,వార్డు సభ్యులు జవ్వాజి ప్రదీప్,ఎర్ర దేవేంద్ర,తుంగ సుస్మిత,మాజీ సర్పంచ్ బక్క రాములు,పరిదే సంతోష్,ఎర్ర మహేందర్,బండ రాజా బాబు,పరిదే శ్రీకాంత్,కల్లెపల్లి రాజు,గొర్రెలకాపరులు బాలయ్య,బీరయ్య,మల్లయ్య,




రాజాలు,సిబ్బంది వారలక్ష్మి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిక్వెస్ట్ బస్టాప్ కోసం వినతి పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు...

తుర్కపల్లి, డిసెంబర్ 29(నిజం చెపుతాం) : భువనగిరి గజ్వేల్ ప్రధాన రహదారిలో గల తిరుమలాపురం గ్రామం బీసీ కాలనీలో సుమారు 50 ఇండ్లు పైన నివాస ఉంటున్నారు.వారి రోజు వృత్తి రీత్యా జగదాపూర్ వెళ్లి వస్తూ ఉంటారు. చీకటి సమయంలో వారి కాలనీ దగ్గర బస్సు ఆగక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు సర్పంచ్ ధోనికేనా రేణుక వెంకటేష్ యాదవ్ ద్రుష్టి కి తీసుకెళ్లడంతో సర్పంచ్ సలహా మేరకు ఆమె భర్త వెంకటేష్ యాదవ్ ఈరోజు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ ని కలిసి రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు కోసం వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబెర్స్ చాడ కరుణాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సముద్రాల వెంకటేష్, నాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భగవాన్ సత్య సాయి బాబా దివ్య రథోత్సవం





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:డిసెంబర్ 29(నిజం చెపుతాం) భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పుట్టపర్తి నుండి బయలుదేరి శ్రీ సత్య సాయి బాబా ప్రేమ వాయిని దివ్య రథోత్సవ యాత్ర సోమవారం భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకుంది సత్యసాయి జిల్లా సేవా సభ్యులు రతాన్ని అపూర్వ స్వాగతం పలికారు ప్రధాన రహదారిపై విద్యుత్ కాంతులతో కన్నుల పండుగగా భువనగిరి పట్టణంలోని సాయిబాబా మందిరం నుండి హైదరాబాద్ చౌరస్తా వరకు రథోత్సవాన్ని పట్టణ ప్రజలు సాయి సేవా భక్తులు దర్శించుకున్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధించిన ప్రేమ సేవ ఐక్యత సోదర భావంతో పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సత్యసాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథయాత్రలు విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో సోమ రాధాకృష మూర్తి,సోమ సీతా రాములు,బాలరాజు,సత్య సాయి సేవాసభ్యులు ప్రజలు తదితరు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ ఎం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా యెర్ర సోమిరెడ్డి ఎన్నిక



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 29(నిజం చెపుతాం) ఆత్మకూర్ ఎం మండల బిఆర్ఎస్ పార్టీ మరియు బిజెపి పార్టీల సర్పంచులు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశమై మండల ఫోరం అధ్యక్షులుగా లింగరాజు పల్లి సర్పంచ్ యెర్ర సోమిరెడ్డిని ప్రధాన కార్యదర్శిగా రాఘవపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా నర్రాముల రామలింగయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భరేగా యెర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో సర్పంచుల సమస్యల పరిష్కారం కైకృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాజీ జెడ్పిటిసి ప్రతికంఠం పూర చందర్ రాజు మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి కోరే బిక్షపతి కాంబోజు భానుప్రకాష్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ సర్పంచుల ఫోరం నూతన కార్యదర్శి పల్లెపహాడ్ సర్పంచ్ సుంకరి మంజుల కోశాధికారి క్రప్రాయిపల్లి సర్పంచ్ కొంగరి యాదగిరి కార్యవర్గ సభ్యులు బిసు ధనలక్ష్మి గడ్డం ముత్తమ్మ సంఘపాక శ్రీవాణి కట్టెకోల శ్రీహరి సూదగాని కళావతి మరియు నాయకులు కా

# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

**- జనగాం సర్పంచ్ లోడె రఘు (రవి)**

సంస్థాన్ నారాయణపురం,జనగాం డిసెంబర్29,(నిజం చెపుతాం):గ్రామాల్లో నిర్వహించే పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జనగాం సర్పంచ్ లోడే రఘు (రవి) అన్నారు.సోమవారం జనగాం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆరేగూడెం,లో మండల పశు వైద్యులు బాలకృష పశువులకు నట్టన నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లోడె రవి మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు యజమానులు నట్టల నివారణ టీకాలు వేయించాలని సూచించారు.గ్రామాల్లో నిర్వహించే శిబిరాల్లో టీకాలు వేయించినట్లయితే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గొర్ల కాపరుల సంఘం సొసైటీ ఛైర్మెన్ కుట్ల నర్సింహ యాదవ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గడ్డం రవి,ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలగొని వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకులు రామక్రిష ,గొర్ల కాపరుల సంఘం సొసైటీ డైరెక్టర్ రాజు,శ్రీశైలం,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులతో ప్రభుత్వాన్ని కొనసాగించలేవు రేవంత్ రెడ్డి ఇదేనా ఇందిరమ్మ పాలన అంటే

**- మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి**

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 29(నిజం చెపుతాం) అసెంబ్లీ సమావేశాల సందర్భరేగా మాజీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పల్లెర్ల మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని నర్సింహా రెడ్డిని ఆత్మకూరు పోలీసులు వారి వ్యవసాయ క్షేత్రంలో ముందస్తు అరెస్ట్ చేశారు.నాయిని నర్సింహా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ బిల్లులను చెల్లించకుండా మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తుంది రాష్ట్రంలో పాలన చేతకాక ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను నొక్కలని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఉంది.ఈ దగుల్బాజీ కాంగ్రెస్ ప్రభుత్వంన్ని రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో ప్రజలే బుద్ధి చెప్తారు మీరు చేస్తున్నటువంటి దుర్మార్గమైనటువంటి పాలన ఎండ కదుతూనే ఉంటాం మీరు మా విద్యార్థులకు ఇస్తాం అన్న హామీలు జాబ్ క్యాలెండర్ ఎక్కడ ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ మా గ్రూప్-1గ్రూప్-2 కొలువుల భర్తీ ఎప్పుడు 5 లక్షల విద్యా భరోసా కార్డ్



ఎక్కడ విద్యా శాఖ మంత్రి ఎక్కడ యూనివర్సిటీ లో అధ్యాపక నియామకాలు ఎప్పుడు నాన్-టీచింగ్ పోస్టుల భర్తీ ఎప్పుడు మెస్ బకాయిల చెల్లింపు ఎప్పుడు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఎక్కడ విద్యార్థినులకు స్కూటీ లు ఏవీ ఈ హామీలు నెరవేర్చిన తర్వాత అసెంబ్లీ లో అడుగు పెట్టాలి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నటువంటి ప్రభుత్వాన్ని ఎక్కడికి అక్కడ ప్రజాక్షేత్రంలో నిలదీస్తూనే ఉంటాం ప్రశ్నిస్తూనే ఉంటాం అని అన్నారు

# టియుడబ్ల్యుజే హెచ్ -143 జిల్లా కో కన్వీనర్లు గా చెరుకు మల్లేష్ గడ్డమీది చంద్రం నియామకం

ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 29(నిజం చెపుతాం) తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే హెచ్- 143) యూనియన్ జిల్లా కో కన్వీనర్లు గా ఆత్మకూరు(ఎం) నవతెలంగాణ విలేకరి చెరుకు మల్లేష్ గౌడ్, భువనగిరి నమస్తే తెలంగాణ ఆర్ సి ఇంచార్జి గడ్డమీద చంద్రం ను నియమించినట్లు టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా కన్వీనర్ కళ్ళెం సంపత్ తెలిపారు. ఈ సందర్భరేగా కో కన్వీనర్ల కు యూనియన్ జిల్లా కన్వీనర్ కళ్ళెం సంపత్ సోమవారం నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్ జిల్లా నాయకులు రేగోటి పాండురంగం, మండల నాయకులు లోడి



భాస్కర్, మల్లం నవీన్, గాడిపల్లి ఉదయ్ కుమార్,కాడిగల్ల వెంకటేష్, మేడి స్వామి,పెండం పురుషోత్తం తవిటి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకూర లక్ష్మయ్య 3వ వర్ధంతి వేడుకలు





**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:డిసెంబర్ 29(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు,బ్రెడ్ పంపిణీ భువనగిరి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్వర్గీయ శ్రీకూర లక్ష్మయ్య గారి 3వ వర్ధంతి సందర్భరేగా నేడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,ఖమ్మం కొత్తగూడెం జిల్లా సంవిధన్ అడ్వైజర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవే స్ చీస్తీ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు డి.రాములు పాల్గొన్నారు.ముఖ్య నేతల ప్రసంగం - నిరుపమాన సేవలు: శ్రీకూర లక్ష్మయ్య గారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేశారని నేతలు కొనియాడారు. ఆదర్శప్రాయం భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్గా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఆయన అందించిన సేవలు మరువలేనివని,ఆయన కృషి నేటి కాంగ్రెస్ యువతరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భరేగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ సిటిజన్ శెట్టి బాలయ్య యాదవ్ పట్టీకారి సత్య నారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాదురి నరసింహ మాజీ కౌన్సిలర్లు కుక్కదువ్వ సోమయ్య,మాజీ చైర్మన్ పోతాం శెట్టి వెంకటేష్,కైరం కొండ వెంకటేష్,సలావుద్దీన్,కూర శివ కుమార్,కూర సిద్దు రాజషేకర్ షాది ఖానా చైర్మన్ ఎజాస్ బీసీ సంఘం నర్సింహా ఎండీ అఖిల్ డాకూరి ప్రకాష్ సిహెచ్ విశ్వేశ్వర రావు, ఎండీ హమీద్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని శ్రీకూర లక్ష్మయ్య గారికి ఘనంగా నివాళులర్పించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

**- జనగాం సర్పంచ్ లోడె రవి**

సంస్థాన్ నారాయణపురం,జనగాం, డిసెంబర్29,(నిజం చెపుతాం):సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదనీ జనగాం గ్రామ సర్పంచ్ లోడే రవి అన్నారు.మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన 34500,రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జనగాం గ్రామానికి చెందిన ఏర్పుల లింగమ్మ కి అందచేశారు.ఈసందర్భరేగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,డీఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు గోసుకొండ చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం



యాదగిరి,కుట్ల నర్సింహ యాదవ్,మహ్మద్ కాలేక్,గడ్డం మల్లయ్య,పొలగొని వెంకటేశం,వార్డు సభ్యులు మంచాల రవీందర్,యువజన కాంగ్రెస్ నాయకులు రామక్రిష ,నాంపల్లి శంకర్,చుక్క చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

**- సర్పంచ్ పానుగోతూ వసంత,బాలు నాయక్**

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 29,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వెంకం భావి తండా స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన పానుగోతు వసంత,బాలు నాయక్ నేడు గ్రామపంచాయతీలో అడుగుపెట్టారు.తదనంతరం గ్రామంలోని పురవీధుల గుండా కలియ తిరుగుతూ పారిశుద్ధ్యాన్ని పరిశీలించి అవసరమైన చోట బ్లీచింగ్,ఫాగింగ్,చెత్తను నిర్మూలింప చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్,రాజు నాయక్,గ్రామపంచాయతీ సిబ్బంది,ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు,





# మాస్టర్ కేశవ్ గౌడ్‌కు నంది పురస్కార్ అవార్డు



జడ్చర్ల డిసెంబర్ 29, (నిజం చెపుతాం) ఆదివారం నాంపల్లి ఉర్దూ మస్కాన్ ఆడిటోరియం లో డ్రాగన్ షాడో కుంపు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సయ్యద్ అన్సర్ అలీ నిర్వహించిన నేషనల్ సుప్రీం మల్టీ టాలెంట్ నంది అవార్డు 2025 కార్యక్రమంలో గంగాపూర్ గ్రామానికి చెందిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు మాస్టర్ కేశవ్ గౌడ్ నంది అవార్డు అందుకున్నారు. దాదాపు 24 సంవత్సరాల నుండి నిరుపేద విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించడం గ్రామీణ స్థాయి విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో పతకాలు సాధించే విధంగా తీర్చిదిద్దడం, క్ హైదరాబాదులో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ద్వారా 2022 లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో 5483 క్రీడాకారులతో అత్యధిక క్రీడాకారులతో అంతర్జాతీయ స్థాయి నిర్వహించడం, పలు అవార్డు అందుకున్న మాస్టర్ కేశవ గౌడ్ కి నేషనల్ సుప్రీం మల్టీ టాలెంట్ మార్షల్ ఆర్ట్స్ నంది పురస్కార్ అందుకున్నారు.నంది అవార్డును ముఖ్యఅతిథి సినీ హీరోయిన్ గీత హేమంత్, నిర్వాకులు అన్సర్ అలీ, మాస్టర్ యూసఫ్, మాస్టర్ ఖజావుద్దీన్, మాస్టర్ శౌకత్,మాస్టర్ కరీం,మాస్టర్ శివ క ృష గౌడ్,మాస్టర్ అనిల్ తదితరులు అవార్డును మరియు సర్టిఫికెట్ మాస్టర్ కేశవ్ గౌడ్ కి అందజేసి అభినందించారు.

## జడ్చర్ల మాజీ వార్డు సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు

జడ్చర్ల డిసెంబర్ 29, (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు డా. చర్లకొల్ల లక్ష్మారెడ్డి ,లి పట్టణ మాజీ వార్డు సభ్యులు పున్న సుధ కాశీ విశ్వనాథ్ , పుత్రుడు పున్న ధనుష్లి ఇటీవల గుండె పోటు తో మరణించడం వల్లా నేడు వారి స్వగ ృహం కి వెళ్లి సుధ కాశీ విశ్వనాథ్ నిలి , వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి , మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య , కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామినీ దర్శించుకున్న మాజీ మంత్రి వర్యులు

జడ్చర్ల డిసెంబర్ 29, (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు డా. చర్లకోళ్ల లక్ష్మారెడ్డి , మున్సిపల్ పరిది కల్వకుర్తి రోడ్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం కు వెళ్లి దేవాలయం లో జరుగుతున్న పడిపూజలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అయ్యప్ప దీక్ష స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు,



## రైతులకు సరిపడా యూరియా నిల్వలు

**- జిల్లా వద్ద అందుబాటులో 10 వేల 131 మెట్రిక్ టన్నులో యూరియా స్టాక్**
**- యూరియా కొరత ఉంది అనే దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దు**
**- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



రామగుండం డిసెంబర్ 29, (నిజం న్యూస్)సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగిహాీజన్ లో సాగు విస్తీర ం,రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 38 వేల,మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రణాళికలు తయారు తయారు చేసామని,జిల్లాకు ఇప్పటివరకుహో15 వేల162హమెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వచ్చిందని కలెక్టర్ తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని,మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు),డి.సీ.ఎం (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్),ఎఫ్.పి.ఓ(రైతు ఉత్పత్తి దారుల సంస్థలు)లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.
ప్రస్తుతం మనహో పెద్దపల్లి జిల్లాలో 10 వేల131 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలోని రైతులు యూరియాను ముందస్తుగా ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా..బుక్ చేసుకొని, ప్రశాంతంగా విడతల వారీగా మీకు అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చుని తెలిపారు ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా,సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపులహకోసంహొవ్యవసాయ శాఖా డైరెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లడంహొజరుగుతుందని అన్నారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని,జిల్లా యంత్రాగం,జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా,మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి ద ృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలోహాపేర్కొన్నారు.హహొ

## రైతుల సౌకర్యార్థం యూరియా యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలి





**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల**



మహబూబాబాద్, డిసెంబర్,29, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన యూరియా యాప్‌ను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల అన్నారు ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచనల మేరకు ఈరోజు నుంచి జిల్లా వ్యాప్తంగా యూరియా యాప్ అమలులోకి తీసుకువస్తున్నట్లు ఆమె తెలిపారు భూమిలో సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులు, నాన్–డీఎస్ రైతులు తమ ఫోన్ నంబర్ లేదా ఆధార్ నంబర్ ద్వారా మొబైల్ ఫోన్‌లో లాగిన్ అయి పంట వివరాలు నమోదు చేయాలని సూచించారు ఈ యాప్ ద్వారా జిల్లాలోని ఎరువుల డీలర్ల జాబితా, వారి వద్ద అందుబాటులో ఉన్న యూరియా స్టాక్ వివరాలు రైతులు ప్రత్యక్షంగా తెలుసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది రైతులకు యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కల్పించి, యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానం నేర్పించాలని ఆమె ఆదేశించారు ఈ సందర్భంగా ఈ రోజు జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

## 8 పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాల అవార్డు ప్రధానం





**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం డిసెంబర్ 29,( నిజం న్యూస్)జిల్లాలోని ఎనిమిది పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాలల అవార్డు ప్రధానం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక ృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో స్వచ్ఛతే అంశంలో ఉత్తమ పనితీరు కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లాస్థాయి అవార్డులను, ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం కింద 6 ముఖ్య అంశాలలో స్వీయ మదింపు (సెల్ఫ్ రేటింగ్ ) నిర్వహించుకున్నాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠశాలలను బయటి వారి నుంచి తనిఖీ చేయించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. త్రాగునీటి వసతి, మరుగుదొడ్లు మూత్రశాలల నిర్వహణ, విద్యార్థులకు చేతులు పడుకోవడానికి సౌకర్యాలు,పాఠశాల పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థుల ప్రవర్తన అవగాహన, మిషన్ లైఫ్ కార్యక్రమాలు (ఏకో క్లబ్ గ్రీన్ క్లబ్బు మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన) ఇటువంటి అంశాలను పరిశీలించి స్వచ్ఛ పాఠశాలలను ఎంపిక చేసామని అన్నారు. స్వచ్ఛ పాఠశాల ఎంపిక కార్యక్రమం ద్వారా పాఠశాలలో హైజిన్ ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణపై అవగాహన మరింత మెరుగుపడిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో.. డీ.ఈ.వో శారద,పీ ఏ ఎం ఓ డాక్టర్.పి.యం. షేక్, సీఎంఓ కవిత,సంబంధిత ప్రధానోపాధ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వివాహ నగదు ప్రోత్సాహ పథకం

**- జిల్లా సంక్షేమ అధికారి సబిత**



మహబూబాబాద్,డిసెంబర్.29, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల వయోవ ృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ, హైదరాబాదు వారి ఆదేశాల మేరకు దివ్యాంగులు, సకలాంగుల మధ్య వివాహానికి మరియు దివ్యాంగులు, దివ్యాంగుల మధ్య వివాహానికి 1 లక్ష రూపాయల నగదు ప్రోత్సాహంగా అందజేస్తుందని జిల్లా సంక్షేమ అధికారి సబిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు వివాహం జరిగిన సంవత్సరంలోపు డబల్ యూ డబల్యూ డబల్యూ. తెలంగాణ.ఈపాస్.గోవ్.ఇన్ వెబ్సైట్ నందు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ధర్మన్న పోరు బాటలో పయనిద్దాం






**- ధర్మన్న 25వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిలుపు**

మహబూబాబాద్, 29,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ ప్రాంత ఉద్యమ నేత, మాజీ సర్పంచ్ ఉద్యమ నేత అమరజీవి బి ధర్మన్న 25వ వర్ధంతి సభ స్థానిక కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీ ధర్మన్న స్థూపం వద్ద నేడు ఘనంగా నిర్వహించడం జరిగింది ధర్మస్థూపానికి ముందుగా నేతలు శ్రేణులు అందరూ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన 25వ వర్ధంతి సభకు చింతకుంట్ల వెంకన్న అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ ధర్మన్న సేవలు మరువలేనివి అన్నారు ధర్మన్న చేసిన ఉద్యమాలు అమోఘం అన్నారు ఈ ప్రాంతంలో భూ పోరాటాలు అనేక ఉద్యమాలు దొర పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ఈ ప్రాంతంలో ప్రజల పక్షాన నిలబడ్డ గొప్ప వ్యక్తి ధర్మన్న అన్నారు ఆయన బాటలో అందరం పయనిద్దామని తెలిపారు 1994లో ఎమ్మెల్యే సీపీఐ గెలవడంలో ధర్మన్న కీలక పాత్ర పోషించి గెలిపించారన్నారు 1995లో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపించడంలో ధర్మాన్నది కీలకపాత్ర అన్నారు ఈ ప్రాంతంలో ఎన్ని కేసులు పెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన ప్రజలకు అండగా నిలబడ్డ ఏకైక గొప్ప వ్యక్తి ధర్మన్న అన్నారు హాకీ క్రీడాకారుడిగా ఈ ప్రాంతంలో క్రీడలు రావడంలో తన వంతు పాత్ర పోషించాడని తెలిపారు ఆ రోజుల్లో పోలీసులు ప్రభుత్వాలు ఎంత నిర్బంధం పెట్టిన వేరవకుండా ప్రజల కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు అమరజీవి ధర్మన్న అన్నారు ధర్మన్న జీవితం సూర్తిదాయకమని ఆయన సూర్తి 25 ఏళ్లుగా ప్రజల మధ్యలో ఉన్నదని అన్నారు ఆయన చేసిన పోరాట మార్గంలో ఈ ప్రాంత కమ్యూనిస్టులంతా పయనం ఇస్తామని ప్రతిజ్ఞ బోనాలు ముఖ్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవ జనవరి 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల పార్టీ శ్రేణులతో జరుగుతుందని దీనిని ఈ ప్రాంతం నుంచి వేలాదిగా కదిలి వచ్చి జయప్రదం చేయాలని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అధిక సీట్లు గెలుచుకొని ఎక్కువమంది ప్రజలకు అండగా సిపిఐ పనిచేస్తుందని బి విజయ సారధి తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి ధర్మన్న సతీమణి బి నీరజారెడ్డి ధర్మన్న ధర్మన్న కుమారుడు ఎన్నారై బి రంజిత్ రెడ్డి పెరుగు కుమార్ దేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న కట్లోజు పాండురంగా చారి వరిపల్లి వెంకన్న తండ సందీప్ వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ ఎండి ఫాతిమా బానోత్ లింగ్య నాయక్ కేదాసు రమేష్ అజ్మీర వేణు ఎండి మహమూద్ జలగం ప్రవీణ్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి కొమ్ము నారాయణ ఐరూరాకుల పాల్ మంద శంకర్ తండ శ్రీనాథ్ ఎండి రఫీ చీది రాల జ్ఞానేశ్వర్ చరిత్ రెడ్డి ధర్మచరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం..జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- కేజీ వీల్స్ వాహనం వినియోగిస్తే మొదటిసారి 5 వేలు,2వ సారి 10 వేల రూపాయల జరిమానా**
**- కేజీ వీల్స్ వాడకం నిషేధం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



రామగుండం డిసెంబర్ 29, (నిజం న్యూస్)రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని,ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ..దొరికితే మొదటిసారి 5,000 రూ.రెండవసారి 10,000 రూ.జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరుగుతుందని,దీని పై రెవెన్యూ,పంచాయతీ రాజ్,వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్ల పైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని,కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గొర్రెలకు నట్టల మందుల పంపిణి

**- వేలేరు గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి**



వేలేరు డిసెంబర్ 29(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లావేలేరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం,పశు వైద్య,పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅధితిలుగా వేలేరు గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి మరియు పశు వైద్యాధికారి డాక్టర్ రణధీర్ రెడ్డి పాల్గోని నట్టల నివారణ మందును గొర్రెలకు తాగించి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలను ఆదుకునేందుకు అనేక రకాల సంక్షేమ పథకాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలొ రాజయ్య,కోంరయ్య,ఆగయ్య,సాంబరాజు,కొమ్రయ్య,తిరుపతి రేడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# 1,800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ శంకుస్థాపనకు చేయాలి..

**- గౌడ కులస్తులకు ఉపాధి కల్పించాలి..**
**- విశ్వబ్రాహ్మణులకు పెన్షన్లు ఇవ్వాలి..**
**- సింగరేణిలో మారు పేర్లు- విజిలెన్స్ బాధితులకు ఉపాధి కల్పించాలి..**



రామగుండం డిసెంబర్ 29, (నిజం న్యూస్)రామగుండం రామగుండంలో..1800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటు విషయంలో.. ఇటీవల మంత్రి వర్గంలో కేబినెట్ నిర యం తీసుకోవడం గొప్ప విషయమని అసెంబ్లీ సమావేశాలలో.. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పేర్కొన్నారు.అయితే ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ప్రాంతానికి వీలైనంత తొందరగా వచ్చి ప్లాంటు ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన చేయాలని ఆయన కోరారు. తద్వారా,ఈ ప్రాంతంలో అర్హత కలిగిన యువతకు ఉపాధి కల్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు.గౌడ కులస్తులకు ఉపాధి,రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి వల్ల గౌడ కులస్తులు ఉపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే చాలా వరకు గౌడ కులస్తులకు సంబంధించిన తాటి,ఈత చెట్లు పరిశ్రమల ఏర్పాటు కింద కనుమరుగయ్యాయని అన్నారు.అయితే వారి జీవనోపాధి కోసం సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశాలను అప్పగిస్తే తాటి,ఈత వనాలను ఏర్పాటు చేయడం వల్ల వారికి జీవనోపాధి కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ విషయంలో మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలి..సింగరేణిలో గత కొంతకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల బాధితులకు సంస్థలో వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.కార్మికుల వారసులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని,వారికి సంబంధించిన విజిలెన్స్ ఎంక్వయిరీలు త్వరగా పూర్తిచేసి సంస్థలో ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలను కోరారు.విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలి..ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వ బ్రాహ్మణులకు సంబంధించి 50 ఏళ్ల వయసు నిండిన వారికి పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. సూక్ష్మ పనులు నిర్వహించే వారు కంటి సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు.వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా 50 ఏళ్లకే పెన్షన్లు ఇవ్వాలన్నారు.అదేవిధంగా పుస్తె- మట్టలు తయారు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్,29,డిసెంబర్,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు,సోమవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల కు పంపి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సోమవారం వివిధ విభాగాలకు చెందిన మొత్తం (86) ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయన్నారు.డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన తోట బిందు తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఇందిరమ్మ ఇల్లు ఇప్పంచాలని కోరారు మహబూబాబాద్ కు చెందిన ఏం. రాజేష్, జిల్లాలో ఎస్సారెస్పీ కెనాల్, కాలువల ప్రక్కన ప్రభుత్వ భూములు కబ్జా గురి అవుతున్నాయని అట్టి భూములను సంరక్షించాలని దరఖాస్తు చేశారు,నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన తూళ్ళ సురేష్ తన తండ్రి పేరు మీద గల ఒక ఎకరం భూమిని అక్రమంగా టి.రవి కుమార్ అను వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకొని వారి తండ్రి పేరు మీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లుని అట్టి స్థలంలో అక్రమంగా నిర్మించుకున్నందున అట్టి నిర్మాణాన్ని నిలుపాలని కోరారు కేసముద్రం మండలం రంగాపురం గ్రామపంచాయతీ సింగిలాల్ తండాకు చెందిన దారావత్ బాల్ సింగ్ తనకున్న 9 ఎకరాలలో మొక్క జొన్న పంట వేసియున్నానని అందుకు సరిపడా యూరియా ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు గుండ్రాతి మడుగు గ్రామ రెవెన్యు పరిధిలోని సర్వే నెంబర్లలో తనకున్న ఎకరం 25 గుంటలకు సర్వే కోసం రెవెన్యు అధికారికి పలు పర్యాయాలు దరఖాస్తు పెట్టుకున్న పట్టిచ్చుకోవట్లేదని అట్టి భూమిని సర్వే చేపించి ఇవ్వగలరని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న,ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, దేశి రామ్ నాయక్, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, ఎల్డిఎం యాదగిరి, వెలోరే అధికారిని సబిత, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, మెప్మా ప్రాజెక్ట్ అధికారిని విజయ, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, సివిల్ సప్లై కృష వేణి, డీఎస్ఓ రమేష్, అన్ని విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీకి నామినేషన్ దాఖలు చేసిన పొన్నం అశోక్ గౌడు

హైదరాబాద్,29,డిసెంబర్, జిల్లా ప్రతినిధి( నిజం న్యూస్)టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడు 30/01/2026న జరగనున్న తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బార్ కౌన్సిల్ సభ్యుడిగా పోటీ చేయడానికి ఈ రోజు ఉదయం 11 గంటలకు తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యాలయంలో అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమానికి టీపీసీసీ లీగల్ సెల్ సభ్యులు, న్యాయవాదులు, గిరిజన న్యాయవాదులు భారీ సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు ఈ సందర్భంగా న్యాయవాది గాంధీ నాయక్ మాట్లాడుతూ,పొన్నం అశోక్ గౌడు గెలిస్తే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు, న్యాయవాదుల సమస్యల పరిష్కారం, జూనియర్ న్యాయవాదులకు నెలవారీ స్టైఫండ్, అలాగే న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ వంటి కీలక హామీలను అమలు చేస్తారని తెలిపారు తెలంగాణ ఉద్యమంలో



న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేసిన గాంధీ నాయక్,పొన్నం అశోక్ గౌడు న్యాయవాదులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని, వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ "మిత్రులారా, మేధావులారా, న్యాయవాదులారా! రాష్ట్రంలోని అందరు న్యాయవాదులను మనస్ఫూర్తిగా కోరుతున్నాను. మీరు అందరూ కష్టపడి పొన్నం అశోక్ గౌడును బార్ కౌన్సిల్ చైర్మన్‌గా గెలిపించాలి" అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోమేడ్చల్ డిస్ట్రిక్ట్ కోర్టు నరేందర్ రెడ్డి, రంగారెడ్డి కోర్టు న్యాయవాది సత్యనారాయణ, ప్రసాద్, రమేష్ రాజు, హుస్సేన్ రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదంలో భావన మృతి- కుటుంబాన్ని పరామర్శించిన కవిత మాలోత్

గార్ల మండలం, 29, డిసెంబర్,జిల్లా ప్రతినిధి( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ములకనూరు గ్రామ ఉప సర్పంచ్ కోటేశ్వరరావు కూతురు భావన ఉన్నత చదువుల నిమిత్తం అమెరికాకు వెళ్లింది. ఈ క్రమంలో నిన్న రాత్రి అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భావన మృతి చెందింది. ఈ విషాదకర వార్తతో ములకనూరు గ్రామంతో పాటు జిల్లావ్యాప్తంగా తీవ్ర విషాదం నెలకొంది ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే భారాస జిల్లా అధ్యక్షులు, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్ మృతురాలి స్వగృహానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. భావన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా కవిత మాలోత్ మాట్లాడుతూ, భావన మృతదేహాన్ని త్వరితగతిన స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు భారత రాయబార కార్యాలయం ద్వారా అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



ఈ విషయంలో పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన యువతి అనూహ్యంగా మృతి చెందడం పట్ల గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న సెయింట్ పాల్స్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు**
**- పాఠశాల యాజమాన్యం క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

తొర్రూరు డిసెంబర్ 29(నిజం చెప్పుతాం)అధిక ఫీజులు వసూలు చేస్తున్న సెయింట్ పాల్స్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు అన్నారు సోమవారం రోజున తొర్రూరు పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో మండల కార్యదర్శి మహేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు హాజరై మాట్లాడుతూ తోరూర్ పట్టణ కేంద్రంలో నీ పాల కేంద్రం వద్ద ఉన్న సెయింట్ పాల్స్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది అని అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం అమలులో లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు.. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని పాఠశాల యాజమాన్యం




పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్ తూర్పు మండల కార్యదర్శి మహేష్, మండల సహాయ కార్యదర్శి సాయి, అభి, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు నట్టల మందు తప్పకుండావేయించాలి

**- అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి**

తొర్రూరు డిసెంబర్ 29(నిజం చెప్పుతాం)గొర్రెలకు నట్టల మందు తప్పకుండా వేయించాలని అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి అన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల మందును సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో సుమారు 500 గొర్రెలకు సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి స్వయంగా వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నట్టల మందు వినియోగంతో పశువుల్లో ఉండే పురుగులు నివారించబడతాయని, దీంతో వాటి ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు దిగుబడులు కూడా పెరుగుతాయన్నారు. ఉచిత నట్టల మందును పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ డోనుక ఉప్పలయ్య,



యాదవ సంఘం సొసైటీ అధ్యక్షులు పల్లె బీరయ్య, వెటర్నరీ సిబ్బంది ఎల్లయ్య, వీఏ విజయ భాస్కర్, రాంప్రసాద్, ఎల్ఎస్ఏ మరియు యాదవ కులస్తులు సైదులు, సోమయ్య, సమ్మయ్య, మహిళా సంఘం నాయకురాలు ముద్దం సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన మహారక్తదాన శిబిరం




**- డఫోడిల్స్ పాఠశాల ప్రిన్సిపల్ జుబేద్ ఖాన్**
**- " ఇచ్చిన ప్రతి రక్త బొట్టు ఒక ప్రాణాన్ని కాపాడుతుంది"- డైరెక్టర్ చింతల నరేందర్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 29(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని డఫోడిల్స్ ఉన్నత పాఠశాలలో ఆదివారం కీ.శే. శ్రీమతి అరుణ మేడం (శకుంతల నాయర్) గారి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సంప్రదాయం మేరకు ఈ సంవత్సరం కూడా మహారక్తదాన శిబిరం అత్యంత ఘనంగా నిర్వహించి విజయవంతంగా ముగించారు.ఈ రక్తదాన




శిబిరంలో సుమారు 300 మందికి పైగా రక్తదాతలు స్వఛందంగా పాల్గొని రక్తదానం చేసి మానవత్వానికి మారు పేరుగా నిలిచారు. "రక్తదానం %--% జీవదానం", "మానవ సేవే మాధవ సేవ" అనే నినాదాలను కార్యరూపంలోకి తీసుకువచ్చారు.పాఠశాల చైర్మన్ శ్రీ చింతల నరేందర్ గారి పిలుపు మేరకు తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, ఇతర పాఠశాలల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా రక్తదానం చేయడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా జీజీపీ సెక్రటరీ శ్రీ గోగుల రాణాప్రతాప్ గారు రక్తదాతలను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ చింతల నరేందర్ గారు మాట్లాడుతూ,"మీరు ఈ రోజు ఇచ్చిన ప్రతి రక్త బొట్టు మరో ప్రాణాన్ని కాపాడుతుంది. ఇది అత్యున్నతమైన మానవ సేవ" అని పేర్కొంటూ, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీలు శ్రీమతి కీర్తన %--% రోహిత్ గార్లు, ప్రిన్సిపాళ్లు శ్రీ అజీమొద్దీన్, జుబేద్ ఖాన్, అకాడమిక్ డీన్ శ్రీమతి ఇందుమతి, వైస్ ప్రిన్సిపాళ్లు శ్రీమతి రీటా, విజయలక్ష్మీ, ఇంచార్జీలు శ్రీమతి శశికళ, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సింగరేణి గురించి మాట్లాడే అర్హత హరీశ్ రావుకు లేదు..

**- ఐ ఎన్ టి యు సిసెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్**




రామగుండం డిసెంబర్ 29, (నిజం న్యూస్గాంధీ భవన్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ శ్రీ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ...సింగరేణి సంస్థపై హరీశ్ రావు మాట్లాడే నైతిక అర్హతే లేదని తీవ్రంగా విమర్శించారు. మీ పదేళ్ల పాలనలోనే పార్లమెంట్లో మీ పార్టీ ఎంపీలు సింగరేణిని ప్రైవేటీకరించే కుట్రకు మద్దతుగా బిల్లుకు ఆమోదం తెలిపిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిందే. మీరు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న,సమయంలో సింగరేణి నిధులను ఇష్టారాజ్యంగా వినియోగించి,సంస్థపై సుమారు రూ.30 వేల కోట్ల బకాయిలు మోపారు.అంతేకాదు, సింగరేణి సొమ్మును సిద్దిపేటకు తరలించి,ఆ నిధులతో అక్కడ స్టేడియం నిర్మించిన విషయాన్ని కార్మికులు,ప్రజలు మరువలేదన్నారు. ఇలాంటి నేపథ్యంతో..ఇప్పుడు సింగరేణి మీద,కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడితే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు.మీ పాలనలోనే మెడికల్ కాలేజీకి రూ.500 కోట్లు కేటాయించినప్పటికీ, కార్మికుల పిల్లలకు కనీస స్థాయిలో మెడికల్ సీట్లు సక్రమంగా కేటాయించలేకపోయిన ఘోర వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని కార్మికులు భావిస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా కల్పించినది వాస్తవం కాదా? ఎన్నడూ లేనివిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,000 పెంపు,ఈ ఏడాది బోనస్ను రూ.5,500కు పెంచినది నిజం కాదా? అలాగే సింగరేణి నియామకాల్లో 35-40 సంవత్సరాల వయో పరిమితి పెంపు, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక బోనస్,బీసీ లైజనింగ్ అధికారిని నియమించడం వంటి కీలక నిర యాలు కార్మికుల సంక్షేమానికి దోహదపడ్డాయని గుర్తు చేశారు.మీ పాలనలో సింగరేణికి కొత్త బొగ్గు బావులు రాకుండా కుట్రలు చేసి,సంస్థ అస్తిత్వాన్నే దెబ్బతీశారని, ఆర్థికంగా బలహీనపరిచారని విమర్శించారు.గడిచిన 10 ఏళ్లలో సింగరేణి ఎలా వంచించారో అప్పటి టిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం అయినా కవిత ను అడిగితే చెప్తుందని అన్నారు.ఇప్పుడు అకస్మాత్తుగా..సింగరేణిపై ప్రేమ చూపించినా, కార్మికులు గానీ,ప్రజలు గానీ నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు.ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని బలపరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని,రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్,థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఒప్పందాలు, హైదరాబాద్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వంటి నిర యాలు సింగరేణి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు.మరోవైపు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి రైతులను,కార్మికులను ఇబ్బంది పెట్టినప్పటికీ, వాటిని ఎదుర్కొంటూ కార్మిక-రైతు పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,సంబంధిత మంత్రుల నాయకత్వంలో.. సింగరేణి సంస్థను బలపరచి,కార్మికుల హక్కులను కాపాడుతున్న ప్రస్తుత ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకుని, మీ పాలనలో చేసిన తప్పులకు ముందుగా సమాధానం చెప్పాలని మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నామని జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి,కాంపల్లి సమ్మయ్య, త్యాగరాజన్,జెట్టి శంకర్ రావు,జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, ఏనుగు రవీందర్ రెడ్డి, సెక్రటరీ రాపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా జైలు తప్పదు

**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్**



మహబూబాబాద్, 29,డిసెంబర్,క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)
మహబూబాబాద్ జిల్లా పరిధిలో నిషేధిత చైనా మాంజా విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా. శబరీష్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గాలిపటాల ఎగరవేతకు యువత సిద్ధమవుతున్న తరుణంలో, ప్రమాదకరమైన చైనా మాంజా వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నాయని, అందుకే ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి కలిపిన దారం) వినియోగం వల్ల పక్షుల మెడలు, రెక్కలు కోసుకుపోవడం, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడటం, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ఎస్పీ వివరించారు. ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారిన ఈ నిషేధిత మాంజాను ఎవరైనా విక్రయించినా లేదా వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు చైనా మాంజా విక్రయం లేదా వినియోగంలో పాల్గొన్నవారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. నిషేధిత మాంజా నిల్వలు, విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రజలు చైనా మాంజాను పూర్తిగా నివారించి, ప్రభుత్వ అనుమతితో ఉన్న కాటన్ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగరవేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# మానుకోటలో లోకల్ జర్నలిస్టుల ఫోరం సమావేశం





మహబూబాబాద్, 29,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మానుకోట జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్లో సోమవారం నిర్వహించిన లోకల్ జర్నలిస్టుల ఫోరం సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సేవాలాల్ వెంకన్న నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹జర్నలిస్టులు సమాజంలో హుందాగా వ్యవహరించాలి. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు రాయాలని సూచించారు ఎవరికి ఊడిగం చేయకుండా,ఎవరి రూపాయికి, పావలకు, పరకకు ఆశపడకుండా,నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువచ్చే బాధ్యత జర్నలిస్టులదని స్పష్టం చేశారు.అలాగే జర్నలిస్టులు తమ ఐడి కార్డులను వెంటనే రెన్యువల్ చేసుకోవాలని, సమాజంలో గౌరవంగా నిలబడాలని కోరారు.లోకల్ జర్నలిస్టుల సమస్యలను ప్రజాప్రతినిధులు గుర్తించి, ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు జర్నలిస్టులకు ఎలాంటి ఆపద వచ్చినా సేవాలాల్ సేన తోడుగా నిలుస్తుందని,చిన్న పత్రికలను ఎవరూ కూడా చిన్నచూపు చూడవద్దని ఆయన సూచించారు ప్రజాపక్షంగా పనిచేసే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు సేవాలాల్ సేన నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు ఈ సమావేశంలో పలువురు జర్నలిస్టులు, సేవాలాల్ సేన నాయకులు, పాల్గొన్నారు.

# గోవిందరావుపేట మండల విద్యార్థులకు వ్యాసరచన పోటీ



**- గ్రామ అభివృద్ధిలో యువత మరియు గ్రామస్తుల పాత్ర**
**- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు**

గోవిందరావుపేట ప్రతినిధి డిసెంబర్ 29 (నిజం చెపుతాం)
గోవిందరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలో గ్రామ అభివృద్ధి లో యువత మరియు గ్రామస్తుల పాత్ర ఎలా ఉండాలన్న విషయం మీద వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు పోటీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సీనియర్స్ జూనియర్స్ సబ్ జూనియర్స్ వారిగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గోవిందరావుపేట గ్రామ సర్పంచ్ జోగా నాయక్ ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ , మహిళా జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి మరియు గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు జంపాల చంద్రశేఖర్,సమ్మక్క స్వప్న ,ఉమారాణి మరియు గ్రామ పెద్దలు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజా విశ్వాసం కోల్పోయిన ఎర్రబెల్లి

**- గెలవలేకనే అసమ్మతి నాయకులతో కోవర్ట్ రాజకీయాలు**





తొర్రూరు టౌన్ డిసెంబర్ 29 (నిజం చెప్పుతాం)ప్రజా విశ్వాసం కోల్పోయిన ఎర్రబెల్లి అసమ్మతి నేతలతో కుమ్మక్కు రాజకీయాలు నడిపాడని, అయినా ప్రజలు కాంగ్రెస్ వెంటే నిలిచారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ స్పష్టం చేశారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూపాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో గెలుపొందారని,అది జీరి ంచుకోలేని ఎర్రబెల్లి మతిభ్రమించి మాట్లాడుతున్నారని తెలిపారు. తొర్రూరు మండలంలో కాంగ్రెస్ అసమ్మతి నాయకులకు కాసులు కురిపించి దయాకర్ రావు కోవర్టు రాజకీయాలు నడిపాడన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎక్కడా చెక్కు చెదరలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి ఎర్రబెల్లికి లేదన్నారు.మండలంలోని సోమారం,మడిపల్లి,చర్లపాలెం గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను దయాకర్ రావు ప్రకటించినట్లు బహిరంగంగా మాట్లాడుతుంటే కాంగ్రెస్ అసమతి నాయకుల పాత్ర ఏంటో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఏఎంసి చైర్మన్ తిరుపతిరెడ్డి,కాకిరాల కాకిరాల హరిప్రసాద్, కిషోర్ రెడ్డి లు అసమతి పేరుతో దయాకర్ రావుకు కోవర్టులుగా పనిచేస్తున్నారని,సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు దయాకర్ రావు దగ్గర డబ్బులు తీసుకొని కాంగ్రెస్ లో ఉండి పార్టీకి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. అసమతి నాయకుల ఆటలు పాలకుర్తి నియోజకవర్గంలో సాగనీయబోమని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మెజార్టీ గ్రామాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని,అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిచారని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో నియోజకవర్గంలో 2.58 లక్షల ఓట్లు పోల్ అయ్యాయని,అందులో కాంగ్రెస్ పార్టీకి 56.8 శాతంతో 1.6 లక్షల ఓట్లు పడ్డాయని, టిఆర్ఎస్ కు కేవలం 35.6 శాతంతో 90 వేల ఓట్లు మాత్రమే పడ్డాయన్నారు. కాంగ్రెస్ కు 15 వేల రైతులకు మెజార్టీతో 21 శాతం ఎక్కువ ఓట్లు పోలయ్యాయని అన్నారు.నియోజకవర్గంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంలో దయాకర్ రావు భయభ్రాంతులకు గురిచేసి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయకుండా ఇబ్బందులకు గురి చేశాడని, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించిందన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి లు పార్టీ కోసం పనిచేసిన వారికి టికెట్ ఇచ్చి సర్పంచ్ గా గెలిపించుకుందున్నారు.బిఆర్ఎస్ పార్టీకి గ్రామాలలో అభ్యర్థులు లేక కాంగ్రెస్ పార్టీ నాయకులను పార్టీలో చేర్చుకొని టికెట్ ఇచ్చారని అన్నారు, పార్టీ గుర్తుపై జరిగే ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎంపీపీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపుతామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అచ్చిరెడ్డి,సర్పంచులు ఎర్ర వెంకటరెడ్డి, బంగారు రమేష్, బానోత్ సాగర్,రజిని బానోత్, బానోత్ శ్రీను నాయక్, బానోత్ బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,గుండాల నరసయ్య,జలకం శ్రీనివాస్,ధరావత్ సోమన్న,దొంగరి రేవతి శంకర్, దేవేందర్ రాజు, నడిగడ్డ శ్రీనివాస్,అలవాల సోమయ్య,చాపల అనిత రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్,వెలుగు మహేశ్వరి, గూడెల్లి రామచంద్రయ్య, సోమిరెడ్డి, దేవేందర్ రాజు, అనిత, జలీల్,, అనిత,రాణి,హేమంత్ నాయక్, జలగం వెంకన్న,చిదిరాల రవి, రమేష్ నాయక్, శోభ, లింబ, రమేష్ రావు,గోపి నాయక్, అజ్మీరా రమేష్ నాయక్,నడిగడం మధు తదితరులు పాల్గొన్నారు

# విలేఖరి ముసుగులో బెదిరింపులకు పాల్పడిన టీ న్యూస్ రిపోర్టర్ అరెస్ట్.

తొర్రూరు డిసెంబర్ 29 (నిజం చెప్పుతాం) ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ ముసుగులో బాధితుల నుండి లక్ష రూపాయలు డబ్బులు వసూలు చేసిన విషయంలో ఈనెల 11వ తారీఖున కేసు నమోదు చేయగా %ూ% 1గా ఉన్న సిగ్నేచర్ స్టూడియో యాంకర్ జాటోత్ ఉపేందర్ %ూ% 3 గా ఉన్న పోల్ రాజు ను ఇదివరకే రిమాండ్ చేయగా పరారీలో గా ఉన్న తొర్రూరు టీ న్యూస్ రిపోర్టర్ శీలం సుమంత్ (%ూ% 2)అనే వ్యక్తిని ఈరోజు మధ్యాహ్నం అదుపులోకి తీసుకొని తొర్రూరు జె ఎఫ్ సి ఎం కోర్ట్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితునికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడం జరిగింది. ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు విలేకరులమని చెప్పి బెదిరింపులకు పాల్పడి పలు నేరాలు చేసిన పరారీలో ఉన్న నిందితులను కూడా త్వరలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది మరియు ఇట్టి కేసులో పూర్తి విచారణ జరుపబడును.

# మునిసిపాలిటీ కార్మికులకు నెలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి




తొర్రూరు టౌన్ డిసెంబర్ 29 (నిజం చెప్పుతాం)దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ మున్సిపల్ కార్మికుల సమస్యలపై కమిషనర్ శ్యాం కుమార్ కు వినతిపత్రం నేడు ఇవ్వడం జరిగింది. దేశవ్యాప్తంగా వివిధ రకాల సరుకుల వస్తువుల ధరలు పెద్ద ఎత్తున పెరిగిన నేపథ్యంలో ఒక కార్మిక కుటుంబం జీవించటానికి నెలకు కనీసం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధనిక వర్గాలకు ఇస్తున్న సబ్సిడీలను, రుణమాఫీలతో పోల్చుకుంటే రెక్కలు ముక్కలు చేసుకుని చెమటలు చిందిస్తున్న కార్మిక వర్గానికి కనీస వేతనం పెద్ద సమస్య కాదని అన్నారు. మున్సిపల్, గ్రామపంచాయతీ, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ తదితర చిరు ఉద్యోగులకు నెల నెల పెరుగుతున్న ఖర్చులతో అష్ట కష్టాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు స్పందించి వెంటనే కనీస వేతనాన్ని అమలు చేయాలని లేదంటే ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. తొర్రూర్లో మున్సిపల్ కార్మికులకు 17 నెలలుగా రాని సబ్బులు కొబ్బరి నూనెల బిల్లులు వెంటనే ఇవ్వాలని కమిషనర్ను కోరారు. ఈఎస్ఐ సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించాలని ఆయన అన్నారు. స్పందించిన కమిషనర్ పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ( టి యు సి ఐ )తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఎండీ శరీఫ్,తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వేల్పుగొండ మహేందర్ తొర్రూర్ యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి,మాచర్ల మురళి సోమయ్య అర్వపల్లి వెంకన్న సురేష్ నరసమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులను కలిసి,ముచ్చటించిన శ్రీమతి మనాలి ఠాగూర్

**- అంతర్గాం మండలాల్లో పర్యటించిన మనాలి ఠాకూర్**

రామగుండం డిసెంబర్ 29, (నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో..రామగుడం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతి మణి మనాలి ఠాగూర్ పర్యటించి,పొలాల్లో నాట్లు వేసిన రైతులను కలుసుకున్నారు.ఈ సందర్భంగా..రైతులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి సాగు పరిస్థితులు, పంటల వివరాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు.అలాగే నాడు,నేడు ఒక అధికారం లేకున్నా ఉన్న,ప్రజలే నా కుటుంబం ప్రజాసేవకే నేను అంకితం అంటూ..మీ వెంటే ఉంటూ మీకు సహాయ,సహకారాలు అందిస్తూ ఉండడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యేగా,ఈరోజు ఉన్నా,లేకున్నా కూడా మీకు ఎప్పుడు ఆపద వచ్చిన నేనున్నానంటూ మీకు సేవలు చేస్తూ ఎమ్మెల్యే ఎప్పుడు మీకు తోడుగా ఉంటాడని,మీకు సేవకుడిగా సేవ చేస్తాడని మనాలి ఠాకూర్ తెలిపారు.అనంతరం రైతులు మాట్లాడుతూ...గత పాలనలో ఒక్క పంటకే నీళ్లు రావడం ఎంతో కష్టంగా ఉండేదని ప్రస్తుతం ఎమ్మెల్యే కృషితో రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు అందుతుండటంతో.. తాము ఎంతో సంతోషంగా ఉన్నామని తలిపారు.సాగునీటిసదుపాయాలు మెరుగుపడడంతో వ్యవసాయ ఉత్పత్తి పెరిగిందని,రైతుల జీవనప్రమాణాలు మెరుగయ్యాయని పేర్కొంటూ,ఇందుకు కారణమైన ఎమ్మెల్యే కి రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ను తదితరులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. ప్రజలు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.